WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 02 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 123
పేజీలు: 08 | వెల: రూ.2:00



## తెలుగులో రాసిన వారికి మార్కులెలా కేటాయించారు

### టీజీపీఎస్సీని ప్రశ్నించిన న్యాయస్థానం

హైదరాబాద్,మే1(సాక్ష్యం): తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని సర్వీస్ కమిషన్ తరఫున లాయర్ తెలిపారు. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరగగా గురువారం మరోమారు హైకోర్టు విచారణ

మిగతా 2 లో..



## కేటీఆర్‌కు లండన్ ఆహ్వానం

### ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు

హైదరాబాద్,మే1(సాక్ష్యం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును

మిగతా 2 లో..




# ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్

## వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ

### హాజరైన చిత్రరంగ ప్రముఖులు

ముంబయి,మే1(సాక్ష్యం): భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం



చేశారు.నాలుగు రోజులపాటు–ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ –వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ–స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే

మిగతా 3 లో..

# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్



- మా అనుభవాన్ని ఉపయోగించుకోండి
- మేం అనేక రకాలుగా కసరత్తు చేసి అనుభవం పొందాం
- రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదు
- రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- పలు రకాల కమిటీలు వేసి స్పష్టంగా ముందుకు వెళ్లాలి
- ఏడాది కాలపరిమితిలో గణనను పూర్తి చేయాలి
- **మీడియా సమావేశంలో కేంద్రానికి సీఎం రేవంత్ సూచనలు**

హైదరాబాద్,మే1(సాక్ష్యం): కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్–రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు– కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు.కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ– ఏర్పాటు– చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ

మిగతా 2 లో..

## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

### కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక



న్యూఢిల్లీ,మే1(సాక్ష్యం): ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకుంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి షా స్పందించారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై

మిగతా 2 లో..

# సమ్మె ఆలోచన విరమించుకోండి

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది
- సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే
- గత అప్పులకు వడ్డీలకోసం అప్పులు చేస్తున్నాం
- **మేడే ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,మే1: ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి

మిగతా 2 లో..

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

### జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం

న్యూఢిల్లీ,మే1(సాక్ష్యం): ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు

మిగతా 3 లో..




## దూకుడు పెంచిన ఎసిబి

### ఏప్రిల్‌లో రికార్డుస్థాయిలో 21 కేసులు

హైదరాబాద్,మే1(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. అవినీతి, అక్రమాస్తుల విషయాల్లో కేసుల నమోదుతో దూసుకెళ్తుంది. కేవలం ఒక్క ఏప్రిల్ నెలలో మొత్తం 21 కేసుల నమోదు అయ్యాయి. 13 ఏసీబీ ట్రాప్ కేసులు, 2 అక్రమాస్తుల కేసులు, 2 క్రిమినల్ దుష్ప్రవర్తన కేసులు, 2 ఆశ్చర్యపరిచే తనిఖీ కేసులు, 2 సాధారణ కేసులు చేసినట్లు- ప్రకటించింది.

మిగతా 2 లో..

## జిఎస్టీ వసూళ్లలో రికార్డు

### గతేడాదిని మించి వసూళ్లు

న్యూఢిల్లీ,మే1(సాక్ష్యం): జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్ నెలలో రికార్డు సృష్టించాయి. గడిచిన నెలలో ప్రభుత్వానికి జీఎస్టీ వసూళ్లు రికార్డ్ స్థాయిలో వచ్చాయి. మే 1న విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఏప్రిల్ నెలలో జీఎస్టీ రూపంలో రూ.2.37 లక్షల కోట్లు వసూల య్యాయి. అంతకుముందు నెలలో అంటే మార్చిలో రూ.1.96 లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లు నమోద య్యాయి. గతేడాది ఏప్రిల్ నెలలో ప్రభుత్వం రూ.2.1 లక్షల కోట్లు– జీఎస్టీ కింద

మిగతా 2 లో..

# బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా?

## ఉగ్రవాదంపై పోరులో ప్రతిపౌరుడు చేతులు కలపాలి

### పహల్గామ్ ఘటనా వ్యాజ్యంపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,మే1(సాక్ష్యం): వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల ఆత్మస్థయిసైర్యాన్ని

మిగతా 3 లో..

## కులగణనను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

- తెలంగాణలోనూ తూతూ మంత్రంగా సర్వే
- ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,మే1 : బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు

మిగతా 2 లో..

# సంపాదకీయం

## కుడితిలో పడ్డ ఎలుకలా కాంగ్రెస్ !

కులగణనపై కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకోవడంలో రాజకీయ ఎత్తుగడ ఉండే ఉంటుంది. పహల్గాం సంఘటనకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం అసాధారణ రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయని అందరూ భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా కేబినేట్ కులగణన నిర్ణయం తీసుకుంటుందని ఎవ్వరూ ఊహించలేదు. ఓ రకంగా కులగణనతో మోడీని ఇరుకున పెట్టాలని చూసిన రాహుల్‌ను గట్టి దెబ్బే కొట్టారని అనుకోవాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ రాహుల్ ఎంతగా వగచినా...ఇక్కడ చేసిన కులగణనతో ఒరింగేమీ లేదు. కులగణన చేపట్టామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ముందుగా సిఎం సీటును బిసిలకు ఇవ్వలేరు. ఇవ్వాలని రాహుల్ కూడా పట్టుబట్టలేరు. అలాగే కులగణన కావాలంటూ గొంతుచించుకుంటున్న రాహుల్ తమ కుటుంబంలోని మూడు పార్లమెంట్ సీట్లను ముగ్గురు బిసిలకు ఇవ్వలేరు. కేవలం రాజకీయ డ్రామాల కోసం ఏదో ఒక సమస్యను తెరపైకి తేవడం, వాదులాడడం, గొంతు చించుకోవడం తప్ప..నిజంగా పేదలకు మంచి చేయాలన్న ధృఢసంకల్పం రాజకీయ నాయకుల్లో కొరవడుతోంది. దళితులు, ఆదివాసీలు, బిసిల పేర్లు చెప్పి ఓట్లు దండుకునే యత్నం తప్ప మరోటి కాదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మధ్యలో కొన్నేళ్లు తప్ప కాంగ్రెస్ అధికారంలో ఉన్నా..కులగణనపై నోరు మెదపలేదు. పదేళ్ల యూపిఎ పాలనలో కూడా రాహుల్‌కు ఈ ధ్యాస రాలేదు. మోడీ అధికారంలో రావడం...పాతుకు పోగానే రాజ్యాంగం, కులగణన గుర్తుకు వచ్చి ఊరూవాడా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణలో కూడా అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిని పరిష్కరించే ప్రయత్నాలు చేయడం లేదు. ఎన్నికల ముందు ప్రస్తావించిన సమస్యలపై పట్టింపు లేదు. అవినీతిలో కెసిఆర్ మునిగాడని, పదిలక్షల కోట్లు సంపాదించారని పదేపదే పాటపాడుతున్న అధికార కాంగ్రెస్ అవినీతిని రుజువు చేయలేక చతికిల పడింది. అందుకే రాజకీయాల్లో ఎవరి ఎజెండాలు వారివే. వాటిని తిప్పికొట్టేందుకు సహజంగానే ఎత్తులు వేస్తుంటారు. కాంగ్రెస్‌ను మరింత దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో ఇక వారికి ఈ అంశంపై మాట్లాడే అవకాశం లేకుండా చేయడమే మోడీ ఎత్తుగడగా కనిపిస్తోంది. కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఇలాగే చూడాలి. కులగణనకు నెహ్రూ వ్యతిరేకమంటూ, రిజర్వేషన్లను రాజీవ్‌గాంధీ లోక్‌సభలోనే వ్యతిరేకిం చారంటూ బిజెపి నుంచి విమర్శలు వచ్చాయి. మండల్ కమిషన్ సిఫార్సులను ఇందిరాగాంధీయే తొక్కిపట్టారని ఆరోపణలూ ఎక్కుపెట్టారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కులగణన గురించి ఆలోచన చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చేయలేదన్న బిజెపి ప్రశ్నలకు కాంగ్రెస్ వద్ద సమాధానం లేదు. కాంగ్రెస్ తన విధానాలకు భిన్నంగా కులగణనను ప్రధాన రాజకీయ అజెండాగా మలచుకుని దానిచుట్టే కార్యాచరణను రూపొందించుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400 సీట్ల ఆధిక్యతను సాధించకుండా చేయటంలో కాంగ్రెస్ రాజ్యాంగం, కులగణన ప్రచారం బాగానే అడ్డుపడింది. మోదీ కోరినట్లుగా 400 లోక్‌సభ స్థానాలను కట్టబెడితే రిజర్వేషన్లను బీజేపీ రద్దుచేస్తుందని కాంగ్రెస్ ముమ్మరంగా ప్రచారం చేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా, ఎంతో పకడ్బందీగా తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశామనీ, దీనికి తామే రోల్ మోడల్ అని రేవంత్‌రెడ్డి ఇప్పటికీ పదేపదే ప్రచారం చేస్తున్నారు. అందుకే బిజెపి ఓ రకంగా ఎత్తుకు పైఎత్తు వేసిందనే చెప్పాలి. కాంగ్రెస్ ఎక్కుపెట్టిన కులగణన అస్త్రంను దెబ్బతీసే ఆలోచనలో భాగంగానే బిజెపి జనగణన–కులగణను ఆమోదించి ఉంటుంది. ఓ రకంగా రాజకీయంగా కాంగ్రెస్‌ను దెబ్బకొట్టే ప్రయత్నం గానే చూడాలి. ఇది కాంగ్రెస్ చంకలు గుద్దుకుని ఎగిరే సందర్భం కూడా కాదు. బిజెపిని తక్కువ అంచనా వేసిన రాహుల్ తను తీసుకున్న గోతిలో తానే పడ్డారు. బిజెపి ఇలా చేస్తుందని ఊహించవుండరు. కులగణనపై కాంగ్రెస్ రాజకీయంగా మరింత విజృంభించకుండా బీజేపీ పావులు కదిపిందని చెప్పాల్సిందే. కులంతో పాటు ఉద్యోగ, విద్య, ఆస్తుల వివరాలను పక్కాగా సేకరించి వాటిని బహిరంగపరిస్తే అసలు రంగు బయటపడుతుంది. ఒక్క కులంతోనే సరిపుచ్చకుండా సామాజికంగా వారి ఆర్థిక స్థిగతులను కూడా వెలికి తీస్తే మంచిది. అప్పుడు కుల జనాభాను బట్టి ఉద్యోగాలు, పదవులు ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న డిమాండ్‌కు అర్థం లేకుండా పోతుంది. ఎందుకంటే మారిన ప్రపంచ పరిస్థితుల్లో కులాల ఆధారంగా వారి ఆర్థిక సామాజిక పరిస్థితిని నిర్వచించలేని రోజులు ఇవి. కుల రిజర్వేషన్లు వచ్చినా అవి కేవలం..ప్రభుత్వ ఉద్యోగాలకూ, ప్రభుత్వ విద్యాసంస్థలకూ మాత్రమే పరిమితం అయ్యే అవకాశాలే ఎక్కువ. ప్రైవేటు రంగానికి కూడా రిజర్వేషన్లను వర్తింపచేయాలనే డిమాండు ఉధృతమైనా ఆచరించడానికి ఆయా సంస్థలు సిద్ధంగా లేవు. అలా చేస్తే వారు బిచాణా ఎత్తేస్తారు. నిజానికి కులాలకు ఎంతవరకూ రిజర్వేషన్లు ఉండాలన్న విషయంపై రాజకీయంగా ఇప్పటివరకూ ఏకాభిప్రాయం లేదు. కులజనాభాను బట్టి వాటాలు నిర్ణయించి, ఉద్యోగావకాశాలు ఇవ్వాలనే డిమాండ్ వస్తే..అది రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తుంది. ముందుగా రాజకీయంగా పదవులను ఇవ్వాలని కోరుతారు. సిఎంలు మొదలు మంత్రుల వరకు ఇప్పుడు పదవులు అనుభవిస్తున్న వారు చాపచుట్టేసి ఇంట్లో కూర్చోవాల్సి వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మిగతా చోట్ల డిమాండ్ అన్నది సాధ్యం కాదు. అందుకే కేవలం కులాల లెక్కలు సేకరించడంతో పాటు, ఆర్థిక స్థితిగతులను కూడా పక్కాగా తేలిస్తేనే ఏయే కులాల్లో ఎంతమంది పేదలు ఉన్నారో తేలుతుంది. జనాభా సేకరణలో కులలెక్కలు చేపట్టం మొదలయితే ఇక ప్రతిసారీ ఇది కొనసాగించాల్సి ఉంటుంది. కర్ణాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వ హయాంలో పదేళ్లక్రితం వందకోట్లకు పైగా ఖర్చుపెట్టి చేసిన కులగణనపై ఏకాభిప్రాయాన్ని సాధించలేకపోయారు. ఇప్పటికీ ఆ కుల నివేదికను బయటపెట్టలేక పోతున్నారు. కర్ణాటకలో రెండు ప్రధాన కులాలైన వక్కలిగలు, లింగాయతులు తమ జనాభాను తక్కువగా చూపించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తెలంగాణ కులగణనపైనా విమర్శలు ఉన్నాయి. చాలాందిని లెక్కల్లోకి తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో కులగణన ద్వారా ఏం సాధిస్తారో కాంగ్రెస్ చెప్పగలగాలి. పార్టీపరంగా అమలుచేయగలగాలి. అప్పుడే డిమాండ్‌కు అర్థం ఉంటుంది. మొత్తంగా కులగణన చేపట్టాలన్ననిర్నయంతో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యిందనే చెప్పాలి.

# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్

మొదటిపేజీ తరువాయి..

మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల పెట్టమని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం.






కమిటీ– వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు– చెప్పారు. మంత్రుల కమిటీ– ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు– తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట తెలంగాణ బలహీన వర్గాల తరఫున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

## కులగణనను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు‘ అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో



నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారుణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీనీ కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల పట్ల మొసలి కన్నీరే కార్చింది.. 2018లో మోడీ ప్రధాని అయ్యాక బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్దంగా చట్టం చేశారు.. అన్ని వర్గాలకు న్యాయం చెయ్యాలని.. ఆర్థికంగా వెనకబడిన వర్గాల కోసం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది మోడీ ప్రభుత్వం అని కిషన్ రెడ్డి అన్నారు. కాగా, మహిళల సాధికారిత కోసం 35 శాతం రిజర్వేషన్లు కల్పించామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసి.. వాళ్లకు న్యాయం చేసింది మోడీ సర్కార్.. 1981 నుంచి 1931 వరకు కులగణన జరిగింది.. ఆ తర్వాత కులగణ జరక్కుండా కాంగ్రెస్ వ్యవహరించింది.. కులగణనకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మండిపడ్డారు. మండలి కమిషన్ నివేదికను రాజీవ్ గాంధీ వ్యతిరేకించారు.. 2010లోనే సుష్మాస్వరాజ్ కులగణన అంశాన్ని లేవనెత్తారు.. సామాజికంగా అన్ని వర్గాలకు లబ్ధి జరగాలి అని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా.. దేశ హితం కోసమేనన్నారు. న్యాయ స్థానాలకు తీర్పుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది.. మేం చేసే కులగణనలో మతం ప్రాతిపదికన ఏ మతాలను బీసీల్లో చేర్చేది లేదు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు.

## సమ్మె ఆలోచన విరమించుకోండి

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు– చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు– రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన మూడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు– అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటుంబం మాత్రం కోట్లు– వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## ప్రతికూల పరిస్థితులతో రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

మహబూబ్‌నగర్,మే1(సాక్ష్యం): ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## ఉగ్రవాదులను వెంటాడి వేటాడి పట్టుకుంటాం

### కేంద్రమంత్రి అమిత్ షా హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు–కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు. వెంటాడి వెంటాడి అంతం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.



## కేటీఆర్‌కు లండన్ ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠి తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన




అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## తెలుగులో రాసిన వారికి మార్కులెలా కేటాయించారు

మొదటిపేజీ తరువాయి..

చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. ‘ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలన్నారు. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలని టీ-జీపీఎస్సీని ఆదేశించారు.టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరపు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు.



## దూకుడు పెంచిన ఎసిబి

మొదటిపేజీ తరువాయి..

20 మంది ప్రభుత్వ ఉద్యోగులు అరెస్ట్, రిమాండ్ చేయబడ్డారు. కాగా, 5. 02 లక్షల సొమ్మును ఏసీబీ సీజ్ చేసింది. ఒక అధికారి ఇంట్లో సోదాలు చేసి 3.51 కోట్ల రూపాయల అక్రమాస్తులను గుర్తించింది. మాజీ ఊకఈ హరిరామ్ అక్రమాస్తులు మార్కెట్ వాల్యూ ప్రకారమ్ 13.50 లక్షల ఆస్తులుగా గుర్తించారు. లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేయాలని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు పేర్కొన్నారు.

## భూభారతిపై విస్తృత అవగాహన

### పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లామన్న పొంగులేటి

హైదరాబాద్,మే1(సాక్ష్యం): భూ భారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

## నేడు రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ నేతలు

### బిసి బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు

హైదరాబాద్,మే1(సాక్ష్యం): రాజ్‌భవన్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు కలవనున్నారు. ఏప్రిల్ 8వ తేదీన బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి కాంగ్రెస్ బీసీ నేతలు ధన్యవాదాలు తెలపనున్నారు. ఉదయం రాజ్ భవన్ తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు- మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, కేశవరావు ,మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, దండే విఠల్, విజయశాంతి, నారాయణ, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వాకటి శ్రీహరి, మక్కన సింగ్ రాజ్ ఠాకూర్, ఈర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు.

## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

### 2వేలు తగ్గిన బంగారం ధర

హైదరాబాద్,మే1(సాక్ష్యం): బగారం ధరల పెరుగుదలతో దాదాపు 15శాతంకొనుగోళ్లు పడిపోయాయని నివేదికలు వెల్లడించిన వేళ ధరలు దిగి వచ్చాయి. అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్‌లో ఆల్-టైమ్ గరిష్ఠానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కన్పించడం, డాలర్ విలువ బలపడుతుండటంతో పుత్తడికి గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. గురువారం ఒక్క రోజే 10 గ్రాముల పుత్తడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.2,180 తగ్గి రూ.95,730 (10 గ్రాములకు) పలుకుతోంది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దీంతో వరుసగా రెండో రోజు పుత్తడి ధర దిగొచ్చినట్లు- పేర్కొంటు-న్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు- తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బుధవారం బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12,000 కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4,000 కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16,000 కోట్లు-గా ఉండొచ్చని ఆలిండియా జువెలర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

## రాజ్‌నాథ్‌తో అమెరికా రక్షణమంత్రి సంభాషణ

### భారత్‌కు సంఘీభావం ప్రకటించిన మంత్రి

న్యూఢిల్లీ,మే1(సాక్ష్యం): భారత రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ కు అమెరికా డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సేత్ ఫోన్ ద్వారా మాట్లాడారు. జమ్మూ, కశ్మీర్ పహల్గాంలో అమాయక పౌరులను చంపడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భారత పౌరులకు జరిగిన నష్టానికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అమెరికా భారతదేశంతో సంఘీభావంగా నిలుస్తుందని చెప్పారు. భారతదేశం తనను తాను రక్షించుకునే హక్కుకు అమెరికా ఎప్పుడూ మద్దతు ఇస్తుందని కార్యదర్శి హెగ్సేత్ అన్నారు. ఉగ్రవాదంపై భారతదేశం చేస్తున్న పోరాటంలో అమెరికా ప్రభుత్వం యొక్క సంపూర్ణ మద్దతును ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్.. పాకిస్థాన్ ఎంతో కాలంగా చేస్తున్న అకృత్యాలని పీట్ హెగ్సేత్ కు వివరించారు. పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చే చరిత్రను కలిగి ఉందని రాజ్ నాథ్ వివరించారు. ప్రపంచ సమాజం ఇలాంటి దారుణమైన ఉగ్రవాద చర్యలను స్పష్టంగా, నిస్సందేహంగా ఖండించడం పిలుపునివ్వడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు.

## రూ అఫ్జాపై రామ్‌దేవ్ వీడియో

### హైకోర్టు తీవ్ర ఆగ్రహం

న్యూఢిల్లీ,మే1(సాక్ష్యం): రూఅఫ్జాపై రామ్‌దేవ్ కొత్త వీడియో విడుదల చేయడంపై ఢిల్లీ హైకోర్టు గురువారం తీవ్రంగా స్పందించింది. అవమానకరమైన వ్యాఖ్యలతో రూఅఫ్జాపై రామ్‌దేవ్ మరో కొత్త వీడియోను రూపొందించడం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. రామ్‌దేవ్ ప్రవర్తన ఆయన ఎవరి నియంత్రణలోనూ లేరని, తన సొంత ప్రపంచంలో నివసిస్తున్నారని ధృవీకరిస్తుందని జస్టిస్ అమిత్ బన్సాల్ పేర్కొన్నారు. ఆయన ఆలోచనలను తనలోనే ఉంచాలని, వాటిని వ్యక్తపరచవలసిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. హమ్‌దార్ద్ సంస్థకి చెందిన రూఅఫ్జాపై రామ్‌దేవ్ ఇకపై ఎటు-వంటి బహిరంగ వ్యాఖ్యలు, ప్రకటనలు లేదా వీడియోలను పోస్ట్ చేయకూడదంటూ గతంలో కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వుల దృష్ట్యా ఆయన అఫిడవిట్, వీడియో ప్రాథమికంగా కోర్టు ధిక్కారణ కిందకే వస్తాయని బన్సాల్ మండిపడ్డారు. విచారణకు హాజరుకావాల్సిందిగా రామ్‌దేవ్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ నెల ప్రారంభంలో పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రచారం చేస్తూ.. రూఅఫ్జా నుండి వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని రామ్‌దేవ్ ఆరోపించారు. షర్బత్ జీహాద్ అంటూ రూఅఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ వ్యాఖ్యలపై విచారణ చేపట్టాల్సిందిగా హమ్‌దార్ద్ కోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాం÷-రతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా ఆన్‌లైన్ కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రామ్‌దేవ్ తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈహామీని ధృవీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది.

## శంషాబాద్‌లో మూడున్నర కిలోల బంగారం పట్టివేత

హైదరాబాద్,మే1(సాక్ష్యం): శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా బంగారం పట్టివేసారు. మస్కట్ నుంచి వచ్చిన విమాన సిబ్బంది వద్ద బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మస్కట్ నుంచి బంగారం తెచ్చి గ్రౌండ్ స్టాఫ్ కు ప్యాసింజర్లు అందించారు. ఎయిర్ పోర్ట్ నుంచి బంగారాన్ని బయటికి తీసుకొచ్చేందుకు గ్రౌండ్ స్టాఫ్ ప్రయత్నించగా.. 3.5 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు. బంగారం స్మగ్లర్ కి సహకరించిన గ్రౌండ్ స్టాఫ్ ని డీఆర్ఐ అధికారులు పట్టు-కున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి పార్కింగ్ వరకు బంగారం తీసుకొచ్చి అప్పగిస్తుండగా పట్టు-కుని.. 3.5 కిలోల బంగారాన్ని సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ దాదాపు 3 కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచానా వేశారు.

# ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా భారత్




మొదటిపేజీ తరువాయి..

నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫొటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

# బలగాల ఆత్మస్థైర్యం దెబ్బతీస్తారా?



మొదటిపేజీ తరువాయి..

దెబ్బతీయాలను కుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ధర్మాసనం సూచించింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కి పడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడి పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించొద్దని, ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారని ధర్మాసనం వెల్లడించింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు- పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది. కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి గట్టిగా బదులిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త




డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు- అటు- పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటు-ంది. దీంతోపాటు- బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

# రాహుల్ గాంధీ ముందుచూపున్న నేత

### కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తాతేలింది
### మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే?
### కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్,మే1(సాక్ష్యం): రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెళ్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ-పీసీసీ వర్కింగ్



ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## జిఎస్టీ వసూళ్లలో రికార్డు

మొదటిపేజీ తరువాయి..

వసూలు చేసింది. వార్షిక వసూళ్ల స్పీడు 12.6 శాతంగా ఉండటం అంటే, 17 నెలల్లో ఇదే గరిష్ఠం. ఆర్థిక వ్యవస్థకు వినియోగం కూడా తోడవడంతో త్రైమాసిక




వసూళ్లు 2025 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ .5.75 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దేశీయ లావాదేవీల నుంచి జీఎస్టీ ఆదాయం 10.7 శాతం పెరిగి రూ.1.9 లక్షల కోట్లకు చేరుకోగా, దిగుమతి చేసుకున్న వస్తువుల ఆదాయం 20.8 శాతం పెరిగి రూ.46,913 కోట్లకు చేరింది.

## తెలుగు చిత్రసీమ ఊపిరి పీల్చుకుంది

### హిట్-3 టీమ్‌ను అభినందించిన దిల్‌రాజ్

హైదరాబాద్,మే1(సాక్ష్యం): 'హిట్ 3'తతో తెలుగు చిత్రపరిశ్రమ మళ్లీ ఊపిరి పీల్చుకుందని నిర్మాత దిల్ రాజు (ఉ శిష) అన్నారు. ఈ సినిమా విజయంలో భాగంగా చిత్రబృందం తాజాగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన



పాల్గొన్నారు. టీమ్‌ను అభినందించారు. ఇది మరెంతగానో విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు చిత్రపరిశ్రమ ఈరోజు మళ్లీ ఊపిరి పీల్చుకుంది. గత నెలలో ఎన్నో చిత్రాలు విడుదలయ్యాయి. కానీ, ప్రేక్షకులు మాత్రం థియేటర్లకు అంతగా రాలేదు. సరైన చిత్రాలు లేక రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలాచోట్ల గత నెలలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూత పడ్డాయి. అలాంటి సమయంలో చిత్ర పరిశ్రమ మొత్తం 'హిట్ 3'పై నమ్మకం పెట్టు-కుంది. మూడు రోజుల క్రితం ఆన్‌లైన్ బుకింగ్స్ చూసి మేము ఎంతో ఆనందపడ్డాం. సినిమా చూసిన ప్రేక్షకులందరూ ఒకటే మాట చెబుతున్నారు. చివరి అరగంట అదిరిపోయిందంటు-న్నారు. కం-టె-ంట్ కొత్తగా ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని మరోసారి నిరూపితమైంది. ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కొత్త ఆలోచనలతో సినిమాలు తీసే బాధ్యత ఇకపై మాపై కూడా ఉందని దిల్ రాజు అన్నారు. తమ ప్రయాణం ఇప్పుడే మొదలైందని.. రానున్న రోజుల్లో తమ సినిమా మరెంతగానో ప్రేక్షకులకు చేరువ అవుతుందని నాని అన్నారు. తమ టీ-మ్‌ను అభినందిస్తూ చిత్రపరిశ్రమకు చెందిన వారి నుంచి ఎన్నో సందేశాలు వచ్చాయన్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా యూఎస్ వెళ్తున్నానని రాగానే సెలబ్రేషన్స్ మొదలుపెడతామని చెప్పారు. ఈ సినిమాతో తనెంటో శైలేశ్ మరోసారి నిరూపించుకున్నారని నాని చెప్పారు. హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందిన చిత్రమే 'హిట్ 3'. ఇందులో నాని, శ్రీనిధి శెట్టి జంటగా నటించారు. అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో నాని నటన సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది.

## లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు

### తమిళనాట రైతు బలవన్మరణం

చెన్నై,మే1(సాక్ష్యం): లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులకు ఒక రైతు బలయ్యాడు. వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తమిళనాడులోని సేలం జిల్లాలో జరిగింది. తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీలో బలవంతపు రికవరీ పద్ధతులను అరికట్టడానికి బిల్లును ఆమోదించిన రెండు రోజులకే ఈ మరణం సంభవించింది. జిల్లాలోని వళపడికి చెందిన తుక్కియంపాలయం నివాసి అయిన 55 ఏళ్ల వడివేలు, తన భూమిని తాకట్టుపెట్టి ఓ ప్రైవేట్ బ్యాంక్ నుంచి రూ. 4.80 లక్షల అప్పు తీసుకున్నాడు. ఏప్రిల్ 10న వాయిదా చెల్లించకపోవడంతో, మంగళవారం బ్యాంక్ లోన్ రికవరీ ఏజెంట్లు- వడివేలుని వేధించడం ప్రారంభించారు. బకాయి చెల్లించడానికి గడువు ఇవ్వడానికి కూడా నిరాకరించారు.దీంతో వేధింపులు భరించలేక వడివేలు పురుగుల మందు తాగి మరణించినట్లు- సమాచారం. రైతు మరణంతో గ్రామ ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకున్నాయి. న్యాయం కోరుతూ రైతు మృతదేహాన్ని తీసుకోవడానికి నిరాకరించారు. ఆ తర్వాత వజపాడి పోలీసులు ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్‌ని ప్రశ్నించేందుకు అదుపులోకి తీసుకున్నారు. దీంతో రైతు మృతదేహాన్ని తీసుకునేందుకు కుటుంబీకులు అంగీకరించారు.

## మధ్యప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం

భోపాల్,మే1(సాక్ష్యం): మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివపురి జిల్లా రిజోడా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గుణ జిల్లాలోని మావాన్‌లో ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లి...తిరుగు ప్రయాణంలో భదౌరా పట్టణానికి సమీపంలోకి రాగానే రోడ్డుపై పశువులను తప్పించబోయే క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరిని మెరుగైన వైద్యం కోసం భోపాల్ తరలించారు. మృతదేహాలను శవపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతులను గోవింద రఘువంశీ (28), సోనూ రఘువంశీ (35), వీరు కుశ్వాష్ (24), హితేశ్ బైరాగి (24)గా గుర్తించారు. వీరంతా రిజోడాకు చెందిన వారిగా మైనా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి గోపాల్ చౌబే తెలిపారు.

## క్రీడాకారులను అభినందించిన ములుగు జిల్లా క్రీడల అధికారి తులా రవి

ములుగు ప్రతినిధి మే 01 (సాక్ష్యం న్యూస్)

హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో సీఎం కప్ -2024 తెలంగాణ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో గెలుపొందిన




క్రీడాకారులకు మెడల్స్ ఇవ్వడం జరిగినది ములుగు జిల్లా చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారులను ములుగు జిల్లా క్రీడల రవి సార్ అభినందించారు ఈ కార్యక్రమంలో కోచ్ కుమారస్వామి, పీడీ దేవి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కండి ప్రపంచ కార్మికులారా ఏకం కండి

### శ్రమ దోపిడీ విముక్తికై పోరాడండి

ములుగు ప్రతినిధి మే (సాక్ష్యం న్యూస్):

కార్మిక సంఘాలు 'కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించండి ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి హాజరుయి కార్మిక జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కేంద్రంలో సిఐటియు,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ హాస్పటల్ లో హామీలీ సంఘం ఆధ్వర్యములో గ్రామ పంచాయతీ ముందు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర



పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకం కండి.. శ్రమ దోపిడీ విముక్తికై పోరాడండి'..అంటూ కార్మిక సంఘాలు కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించండి అనేక పోరాటాల ఫలితంగానే కార్మికులు హక్కులు సాధించుకున్నారని వివరించారు 1886లో చికాగో నగరంలో కార్మికులకు రోజుకు ఎనిమిది గంటల పని దినాల కోసం పోరాటం చేసిన రోజును మేడేగా చేసుకుంటున్నారన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదదించి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది అని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు వివిధ పార్టీల కార్మిక సంఘాల నాయకులు అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర కుల గణన ప్రకటనను స్వాగతించిన మంత్రి సీతక్క

### విధిలేని పరిస్థితుల్లోనే దిగొచ్చిన కేంద్రం

ములుగు ప్రతినిధి మే 01 ( సాక్ష్యం న్యూస్)



దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కుల గణనను చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడానికి మంత్రి సీతక్క స్వాగతించారు. పార్లమెంటు లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వారి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన ప్రక్రియను పూర్తి చేయగా, ఇప్పుడు విది లేని పరిస్థితుల్లో కేంద్రం దిగొచ్చి కుల గణన చేపడతామని ప్రకటించడం తెలంగాణ ప్రభుత్వ ముందు చూపునకు నిదర్శనం అని సీతక్క పేర్కొన్నారు. తెలంగాణలో కుల గణన చేపట్టడంతో ఇతర రాష్ట్రాల్లో, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిందని, ప్రజల డిమాండ్లకు తలొగ్గి తప్పనిసరి పరిస్థితుల్లోనే కేంద్ర ప్రభుత్వం కుల గణనకు అంగీకారం తెరపాల్సి వచ్చిందన్నారు. అయితే ఇప్పటికే జన గణన ఆలస్యమైన నేపథ్యంలో ప్రజలకు సంక్షేమం అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందుకే వీలైనంత తొందరగా జన గణన తో పాటు కుల గణన ప్రక్రియను పూర్తి చేసి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు పెంచాలని కేంద్రాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

దేశవ్యాప్తంగా కుల గణన జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం చిల్పూర్ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి



ఆదేశం మేరకు జనగామ జిల్లా బిజెపి అధ్యక్షులు సౌడ రమేష్ అన్నఆదేశం మేరకు గురువారం రోజున మండల కేంద్రంలో మోడీకి పాలాభిషేకం చేయడం ఈ కార్యక్రమంలో చిల్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రైవేట్ రంగంతోపాటు అన్ని అన్ని ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని. రాజ్యాంగంలో ఆర్టికల్ 246 ప్రకారం గణ అనేది కేంద్ర జాబితాలో 69 వ అంశంగా ఉందని అందువలన జన గణన కులగల బాధ్యత పూర్తి గా కేంద్రం పరిధిలో ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు వేశాల శ్రీనివాస్. ముక్కెర శ్రావణ్ యాదవ్. బిజెపి నాయకులు భూక్య అనిల్ నాయక్. తోట శ్రీనివాస్. కట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదు

**జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత**

**ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా బోధన**

**ఉన్నత శిఖరాలు ఎరిగిన వారు జన్మభూమి కి సేవలు చేయాలి**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి మే 01(సాక్ష్యం న్యూస్):

ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు ఎదిగిన ప్రతి ఒక్కరు తాము పుట్టిన జన్మభూమికి సేవలు చేయాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రజా ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి చర్యలు తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. విద్యను బోధన చేసే ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదని, జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి





సీతక్క మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.63 శాతం విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, రానున్న విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. చిన్నతనం నుండే ఉత్తమ విద్యను అభ్యసించి అనుకున్న స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందినప్పుడే కుటుంబాలను పోషించుకుంటారని, ఆస్తి ఉంటే గుంజుకునే అవకాశం ఉంటుందని విద్యను ఎవరు గుంజుకునే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఇప్పటికే జిల్లాలోని 10 పాఠశాలలకు 100 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, ఏఈ పరిజ్ఞానంతో విద్యా బోధన జరుగుతున్నదని, రానున్న రోజులలో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలకు 150 కంప్యూటర్ లను అందచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడానికి చర్యలు తీసుకున్నామని, దీనిలో భాగంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడడం తనను ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు. భవిష్యత్తులో జీవనోపాధి కోసం ఉపయోగపడే కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం అవసరంతో పాటు, పెద్దలను గౌరవించే సంస్కారం అలపర్చుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల తమ పిల్లలను పంపించాలని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. మంచి జ్ఞానం పొందిన విద్యార్థులు పది మందికి తమరి జ్ఞానాన్ని పంచాలని, ఏజెన్సీ జిల్లాగా పేరు పొందిన ములుగు జిల్లాలో ఉన్నత స్థానాలు ఎదిగిన వారు తమ సేవలను కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం జిల్లాలో తక్కువ శాతం లో ఉత్తీర్ణత ఉన్నప్పటికీ ఈసారి 97.63 ఉత్తీర్ణత సాధించడం హర్షించదగ్గ విషయమని, ఉత్తమ ఫలితాలు సాధించిన 35 మంది విద్యార్థులలో 25 మంది విద్యార్థినిలు ఉన్నారని, నలుగురు మాత్రమే ప్రవేటు పాఠశాలలు చెందిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు భగవంతునితో సమానమని ప్రతి ఉపాధ్యాయుడు తమ స్వంత పిల్లలగా చూసుకుంటూ నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి అభినందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలి

ఏటూరు నాగారం మే 01 (సాక్ష్యం న్యూస్):

139 వ, మే డే ను పురస్కరించుకొని







ఏటూరు నాగారం మండల కేంద్రంతో పాటు చిన్నబోయినపల్లి. శివాపురం. గోగుపల్లి. వెంకటాపురం. రోయ్యూరు. శంకరాయపల్లి. ముల్లకట్ట. రామన్నగూడెం. రామ్ నగర్ గ్రామాల్లో సిపిఎం. సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో హమాలి. భవన నిర్మాణ కార్మికులు. అంగన్వాడి. ఆశ రైతు వ్యవసాయ కార్మిక సంఘం మేడే జెండాలు అవిష్కరించుకొని ర్యాలీ. సభ నిర్వహించారు. సభకు ఎస్.కె సర్వర్ అధ్యక్షత వహించగా ఎండి దావూద్ సిఐటియు జిల్లా అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 19 వ శతాబ్దపు పారిశ్రామిక విప్లవాల కాలంనాటి రోజులు దుర్భరమైన పనిగంటలు ప్రతిరోజు 14 నుంచి 15 గంటలు పని చేయాల్సిందే ఉదయం పనికి వెళ్లిన కార్మికుడు ఎప్పుడొస్తారో తెలియని పరిస్థితి పెట్టుబడిదారుల లాభాపేక్ష కొరకు ఎంతకైనా సిద్ధపడ్డారు. ఈ పని గంటలకు ముగింపు పెట్టాలని ఆలోచనతో 1884 అక్టోబర్ 7 న జరిగిన చికాగోలో సదస్సు కు ఏ ఎఫ్ ఏ ల ఆవిర్భావానికి ప్రేరణ ఇచ్చింది 8 గంటల పని దినం కోసం నినాదించింది అప్పటికే ఆస్ట్రేలియా కార్మిక వర్గం 8 గంటల పని 8 గంటల వినోదం ఎనిమిది గంటల విశ్రాంతి నినాదాన్ని అందుకొని ఉద్యమాన్ని ఉధృతంగా సాగిస్తున్న రోజులవి. 1886 మే 1న ఉదయం 10 గంటలకు చికాగో నగరంలో కార్మికుల సమ్మె మొదలైంది. అది కాస్త అమెరికా అంతా విస్తరించింది 13 వేల పరిశ్రమలు మూతపడ్డాయి. 24 గంటల్లో నే సమ్మె చేస్తున్న కార్మికుల సంఖ్య నాలుగు లక్షలకు చేరుకుంది. అంతకంతకు పోరాటం ఉగ్రరూపం దాల్చి మే 3న హే మార్కెట్ నుండి మహా ప్రదర్శన ప్రారంభం కాగా ఆనాటి పాలకుల ప్రోత్సాహంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఇలా వందల వేల ప్రాణాలు కోల్పోయి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా మార్చి ప్రశ్నించే హక్కు. సమ్మె హక్కు. సంఘం పెట్టుకునే హక్కులు లేకుండా మళ్లీ కట్టు బానిసల్లాగా చేయడానికి బిజెపి ప్రభుత్వం పూనుకుంటుంది.

వెంటనే కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాన్ని వినడకపోతే 140 వ మే డే నాటికి కార్మికులు. కర్షకులు. ఉద్యోగులు. యావత్ ప్రజానీకం దిక్కుతోచని పరిస్థితుల్లోకి వెళ్లి పోరాటాలు ఉధృతం చేస్తే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు సిపిఎం మండల కార్యదర్శి చిటమట రమేష్. మండల నాయకులు వసంత నాగయ్య. నాయిని కృష్ణ. గోగు మల్లయ్య. ఎండి యాకూబ్. బండారి నరసింహులు. బైరబోయిన విష్ణు. లక్ష్మయ్య. రాంబాబు.నాగలక్ష్మి. పార్వతి. సునీల్. రాజు. బాలయ్య. తొలెం కృష్ణయ్య. లక్ష్మీనరసమ్మలతో మండల వ్యాప్తంగా 300 మంది మే డే ఉత్సవాల్లో పాల్గొన్నారు

## అంగన్వాడీలకు వేసవి సెలవులు..!!

ములుగు ప్రతినిధి మే 01 (సాక్ష్యం న్యూస్)

ఇయ్యాల్టి నుంచి నెలరోజుల పాటు అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు హైదరాబాద్,అంగన్ వాడీ కేంద్రాలకు గురువారం నుంచి నెల రోజుల పాటు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. తల్లిదండ్రులు, అంగన్ వాడీ యూనియన్ల విజ్ఞప్తి మేరకు మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నిర్ణయం తీసుకున్నారు. ఆమె ఆదేశాల మేరకు అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అమీర్ పేట వెంగళరావునగర్ లోని కమిషనరేట్ లో బుధవారం అంగన్ వాడీ యూనియన్ నేతలతో డైరెక్టర్ కాంతి వెస్లీ సమావేశమయ్యారు.



అనంతరం సెలవులు ప్రకటించారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలవుల్లో కూడా అంగన్ వాడీ పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు గుడ్లు, సరుకులు అందిస్తామని డైరెక్టర్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ నెల రోజులు అంగన్ వాడీ టీచర్లు ఇంటింటి సర్వే, ఇండ్లకు వెళ్లి ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్ వాడీ కేంద్రాల్లో చేర్పేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డైరెక్టర్ ఆదేశించారు. సెలవులు ఇచ్చినందుకు ప్రభుత్వానికి యూనియన్లు ధన్యవాదాలు తెలిపారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు గుడ్ న్యూస్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల్లో పనిచేస్తున్న సీఆర్టీలు (కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు)లకు 21 రోజుల సమ్మెకాలంకు వేతనాలు, మరణిస్తే అంత్యక్రియల కోసం రూ.30 వేలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ శరత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులను ఐటీడీఏల నుంచి చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు, ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ శరత్ కు 2వేల టీచర్ కుటుంబాలు, తెలంగాణ అశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్ సంఘం నేతలు ధన్యవాదాలు తెలిపారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో, వైకల్యాన్ని ఎదిరించి విద్యార్థులంతా ఉత్తీర్ణులు కావటం అభినందనీయమని, ఇతర విద్యార్థులకు వీరు ఆదర్శమన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామసభల ఏర్పాటు

**నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పోలీస్ శాఖ**

**పోలీస్ వారి సేవలు అభినందనీయం**

**ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్**

ఏటూరు నాగారం మే 01 (సాక్ష్యం న్యూస్):

మండలంలోనీ రామన్న గూడెం గ్రామంలో గురువారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారూ. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ . ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు. ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ శాఖ వారీ ఆధ్వర్యంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ప్రజా శ్రేయస్సు కోసం. నిత్యం ప్రతిరోజు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా



గ్రామసభల ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలు పరిష్కారం చేయడం కోసం పోలీస్ శాఖ సేవలను అందిస్తూ కృషి చేయడం జరుగుతుంది. రామన్నగూడెం గ్రామంలో సైడు కాలువలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే మండల ఎంపీడీవో రాజ్యలక్ష్మి మేడం గారితో మాట్లాడి దగ్గరుండి సైడ్ కాలువలు శుభ్రం చేయించి సమస్య పరిష్కారం చేయడం జరిగింది. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరడంతో. గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి జరిగి నీరు వృధాగా పోతుంది. పక్కన సైడ్ కాల్వలు ఉండడంతో త్రాగునీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు విజ్ఞప్తి చేయడంతో. సంబంధిత అధికారూలతో మాట్లాడి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు కాకుండా మరమ్మత్తు పనులు చేపట్టి చర్యలు చేపట్టడం జరుగుతుందని గ్రామంలో సత్వర సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. వర్షాకాలం రావడంతో కరకట్ట కొట్టుకుపోయి గోదావరి వరద నీరు గ్రామాల్లోకి చేరి గ్రామం నీట మునుగుతుంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో తమకు గోదారి ముప్పు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సమస్య ను విన్నవించారు కరకట్ట వల్ల గోదావరి ముప్పు గ్రామంలోకి వరద నీరు చేరడం గ్రామం నీట మునగడం. సమస్య పరిష్కారం చేయడం కోసం ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకొని వెళ్లి పోలీస్ శాఖ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు . ప్రభుత్వం కరకట్ట నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు పూర్తి అయ్యేంతవరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తున్న పోలీస్ శాఖ సేవలు అభినందనీయమని ప్రజలు పోలీసుల సేవలను కొనియాడుతున్నారు. గ్రామ సభలు నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలి

### కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

### మేడే స్ఫూర్తితో మే20న జరిగే దేశవ్యాప్త సమ్మెనువిజయవంతం చేయాలి

### సిఐటియు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు అతిమేల మానిక్

నారాయణఖేడ్( సాక్ష్యం న్యూస్ ):
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేకమైన విధానాలను ఐక్యంగా తిప్పికొట్టాలని, మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు కార్మికులు ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని సిఐటియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు.. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలో మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ను అతిమేల మానిక్ ఎగరవేశారు ఆటో అడ్డాల వద్ద నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు



చేసి త్యాగాలతో సాధించుకున్న హక్కులను చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ యాజమాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తుందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందని అన్నారు.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు ఉద్యోగులు రైతులు అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా విధానాల అమలు చేస్తుందని అన్నారు ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని అన్నారు.. యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును, 8 గంటల పని దినం రద్దుచేసి 12 గంటలకు పని దినం అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.. కార్మిక ఉద్యోగులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేని పక్షంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.. కనీస వేతనాలు 26,000 పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పనిచేస్తున్న కార్మికులకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.. మేడేస్ పూర్తితో హక్కుల సాధనకు కార్మికులు ఉద్యోగులు పోరాడాలని పిలుపునిచ్చారు.. సిఐటియు నారాయణఖే ఏరియా కార్యదర్శి ఎన్ రమేష్ మాట్లాడుతూ పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు మున్సిపల్ కార్మికులు, అంగన్వాడి టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు హాస్పిటల్ కార్మికులు, మిషన్ భగీరథ , మధ్యాహ్న భోజనం కార్మికులు ఆటో, హమాలి వంటి కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలు శకుంతల సహాయ కార్యదర్శి సిద్ధమ్మ యూనియన్ నాయకులు రవి ఏసు నాగన్న గోపాల్ సాయిలు ఆటో యూనియన్ అధ్యక్షులు మాణిక్యం కార్యదర్శి శివ నాయకులు రాజు నర్సింలు శ్రీనివాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి

ఎంఈఓ ప్రతాప్ రెడ్డి

సాక్ష్యం (పాపన్నపేట మే 1)




ఈనెల 2వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే బాల బాలికలలు ఈ క్యాంపుకు అర్హులన్నారు. ఈ క్యాంపులో డ్రాయింగ్, క్రాఫ్ట్, కరాటే, కుట్లు, అల్లకం, డ్యాన్స్, వివిధ రకాల ఆట పాటలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనునట్లు ఆయన వెల్లడించారు. 15 రోజులపాటు కొనసాగే ఈ క్యాంప్ పాపన్నపేట ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తామన్నారు. ఈ క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ తో పాటు మంచినీటి సౌకర్యం కల్పించనునట్లు ఆయన వివరించారు. మిగతా వివరాలకు 8500200859 నెంబర్ ను సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. వీటిని నేర్పడానికి అర్హత గల ఇన్స్ట్రక్టర్లు తమను సంప్రదించాలని వీరికి ఒకరికి రూపాయలు 3000 చొప్పున చెల్లించడం జరుగుతుందని ఆయన వివరించారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు

## కార్మిక దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేసిన మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి మే 01 (సాక్ష్యం న్యూస్):
గోవిందరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్భముగా జెండా కార్యక్రమాన్ని నిర్వహించగా అట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి, ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కార్మిక శాఖ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం కొన్ని ప్రత్యేకమైన చట్టాలు రాజ్యంగంలో పొందుపరచబడ్డాయి అని అన్నారు. కార్మికుల హక్కులు అంటే కార్మికులకు చట్టపరంగా నైతికంగా ఉండే హక్కులు అని ఈ హక్కులు కార్మికులు తమ పని ప్రదేశాల్లో న్యాయంగా సమానంగా వ్యవహరించడాన్ని నిర్ధారిస్తాయి అని అన్నారు. కార్మికుల హక్కులు సమాన వేతనాలు ఒకే పని కోసం పురుష, స్త్రీ ఇతర వేరు వేరు వర్గాల కార్మికులు సమాన వేతనాలు పొందాలి. పని గంటల పరిమితి కార్మికులు నిర్దిష్ట పని గంటల లోపు



పనిచేయాలి వారికి విశ్రాంతి సమయం ఉండాలి. సురక్షిత పని వాతావరణం కార్మికులు పని చేసే ప్రదేశంలో సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలి. వివక్షత లేని పని: కార్మికులు జాతి, మతం, లింగం లేదా ఇతర కారణాల ఆధారంగా వివక్షతకు గురికాకూడదు. బాల కార్మిక వ్యవస్థ నిషేధం 18సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను పనికి అనుమతించకూడదు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసే హక్క కార్మికులు తమ హక్కులను రక్షించుకోవడానికి మరియు వారి పని పరిస్థితులను మెరుగుపరిచేందుకు కార్మిక సంఘాలను ఏర్పాటు చేయవచ్చు. సామూహిక బేరసారాల హక్కు కార్మికులు వారి హక్కులను రక్షించుకోవడానికి మరియు వారి పని పరిస్థితులను మెరుగుపరిచేందుకు సామూహికంగా యజమానులతో బేరసారాలు చేయవచ్చు.న్యాయమైన పని పరిస్థితులు: కార్మికులు న్యాయమైన మరియు మానవతా పని పరిస్థితులలో పనిచేయాలి. దినసరి కూలీ పనికి వెళ్ళే కార్మికులు వెట్టిచాకిరి చేయకుండా భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల ద్వారా వారికి విముక్తి కలిగింది అని అన్నారు.

కార్మికులు లేకుండా ఎవరు యజమానులు కాలేరు, యజమానులు కావాలంటే ఖచ్చితంగా కార్మికుల శ్రమ అవసరం అని అన్నారు. ఆరోజున కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు రామచంద్రయ్య, వేణు తో పాటుగా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# మేడే: కార్మిక పోరాట స్ఫూర్తి చిహ్నం

– ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు

ములుగు ప్రతినిధి మే 01 (సాక్ష్యం న్యూస్):
మే 1, మేడే – ఇది కేవలం ఒక తేదీ కాదు, కార్మికుల రక్తంతో రాసిన చరిత్ర. శ్రమ గౌరవం కోసం నిలిచిన స్ఫూర్తి జెండా. 19వ శతాబ్దంలో చికాగో వీధుల్లో ప్రారంభమైన ఈ పోరాటం, ఫ్యాక్టరీ గోడల మధ్య నలిగిన కార్మిక గుండెల చప్పుడుగా ప్రపంచవ్యాప్తంగా గుండెల్లో చోటు సంపాదించింది. అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకునే మేడే కార్మికుల త్యాగాలను, ఐక్యతను, సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటాన్ని స్మరించే సందర్భం. ఈ రోజు గురించి కొన్ని కీలక అంశాలను తెలుసుకుందాం.

**మేడే చరిత్ర: ఒక శ్రమ గాథ**

8 గంటల పని దినం: మొదటి అడుగు 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం (18వ శతాబ్దం చివరి నుండి 19వ శతాబ్దం) కార్మికుల జీవితాలను మార్చివేసింది. కానీ, ఈ మార్పు దుర్భరమైన పరిస్థితులను తెచ్చిపెట్టింది.
దీర్ఘ పని గంటలు: కార్మికులు రోజుకు 12 నుండి 16 గంటలు పనిచేసేవారు.
తక్కువ వేతనం: కష్టానికి తగిన వేతనం లేక, జీవనం కష్టతరమైంది.
ప్రమాదకర పని పరిస్థితులు: ఫ్యాక్టరీల్లో సురక్షిత వాతావరణం లేదు.

**బాల కార్మికుల దోపిడీ**

పిల్లలు కూడా తీవ్ర శ్రమకు గురయ్యేవారు.
ఈ అన్యాయానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఏర్పడ్డాయి. సంఘాల ఆధ్వర్యంలో "8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల వ్యక్తిగత జీవనం" అనే నినాదంతో ఉద్యమాలు ఊపందుకున్నాయి. ఈ పోరాటం మేడే ఆవిర్భావానికి పునాది వేసింది.

**హేమార్కెట్ త్యాగం: చిరస్థాయి సంఘటన**

మేడే చరిత్రలో అత్యంత కీలకమైన సంఘటన 1886లో అమెరికాలోని చికాగోలో జరిగిన హేమార్కెట్ ఉదంతం.
1) సమ్మె పిలుపు: 1886లో అమెరికా కార్మిక సమాఖ్య (%ఖీవసవతీష్ఠ్ఞఅశీఅ శీట రాతీస్త్రుఅఱఓవస ుతీఋసవం ఖఅస ఝఎశీతీ ఖఅఱశీఅం%) 8 గంటల పని దినం కోసం దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. మే 1, 1886న వేలాది కార్మికులు సమ్మెలు, ర్యాలీలతో నినదించారు.
హేమార్కెట్ హింస: మే 4, 1886న చికాగోలోని హేమార్కెట్ స్క్వేర్లో శాంతియుత ర్యాలీ జరుగుతుండగా, కార్మిక ఉద్యమాన్ని అణిచివేసేందుకు పెట్టుబడిదారులు పోలీసులను రంగంలోకి దింపారు. కుట్రపూరితంగా బాంబు పేలుడు జరిగింది. పోలీసులు కాల్పులు జరిపారు.
3) కార్మికుల త్యాగాలు: ఈ హింసాకాండలో ఒక పోలీసు అధికారితో పాటు 4 నుండి 6 మంది కార్మికులు చనిపోయినట్లు అంచనా వేయబడింది. అనేక మంది కార్మికులు గాయపడ్డారు.
4)అన్యాయమైన విచారణ: బాంబు దాడికి బాధ్యులనే ఆరోపణలతో ఎనిమిది మంది కార్మిక నాయకులను అరెస్టు చేశారు. సరైన ఆధారాలు లేకుండానే ఏడుగురికి మరణశిక్ష విధించారు. నవంబర్ 11, 1887న ఆల్బర్ట్ పార్సన్స్, ఆగస్ట్ స్పైస్, అడాల్ఫ్ ఫిషర్, జార్జ్ ఎంగెల్లను ఉరితీశారు. లూయిస్ లింగ్ ఉరికి ముందు జైలులో ఆత్మహత్య చేసుకున్నాడు. మైఖేల్ ష్వాబ్, సామ్యూల్ ఫీల్డెన్ల శిక్షను జీవిత ఖైదుగా మార్చారు, ఆస్కార్ నీబెకు 15 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. ఈ త్యాగం కార్మిక ఉద్యమంలో మైలురాయిగా నిలిచింది. 1893లో ఇల్లినాయిస్ గవర్నర్ జాన్ పీటర్ ఆల్ట్గెల్డ్ విచారణ అన్యాయమని పేర్కొంటూ మిగిలిన ఖైదీలను విడుదల చేశాడు.

**మేడే ఆవిర్భావం: ఒక ప్రపంచ నినాదం**

1889లో పారిస్లో జరిగిన సెకండ్ ఇంటర్నేషనల్ సమావేశంలో మే 1ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారు. ఇది హేమార్కెట్ త్యాగాలకు నివాళిగా, 8 గంటల పని దినం కోసం సాగిన పోరాటానికి చిహ్నంగా నిలిచింది. 1890 నుండి ప్రపంచవ్యాప్తంగా కార్మికులు మేడేని ర్యాలీలు, సమ్మెలు, సమావేశాలతో జరుపుకోవడం ప్రారంభించారు.

**ప్రపంచవ్యాప్త వ్యాప్తి: కార్మిక ఐక్యత**

మేడే త్వరలోనే ఐరోపా, ఆసియా, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాల్లో కార్మిక ఉద్యమాలకు ప్రధాన వేదికగా మారింది.
మేడే భిన్న రూపాలు: ఆయా దేశాల ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిస్థితుల ఆధారంగా మేడే విభిన్న రూపాలు తీసుకుంది.
సోషలిస్ట్ ఉద్యమాలు: సోషలిస్ట్, కమ్యూనిస్ట్ ఉద్యమాలు మేడేని కార్మిక హక్కుల కోసం శక్తివంతమైన సాధనంగా ఉపయోగించాయి.
హక్కుల సాధన: మేడే స్ఫూర్తితో అనేక దేశాల్లో కార్మిక సంఘాలు ఏర్పడి, 8 గంటల పని దినం, న్యాయమైన వేతనాలు, సురక్షిత పని పరిస్థితులు వంటి హక్కులను సాధించాయి.
అధికారిక గుర్తింపు: అనేక దేశాల్లో మేడే అధికారిక సెలవు దినంగా గుర్తింపు పొందింది, మరికొన్ని చోట్ల ఇది పోరాట దినంగా కొనసాగుతోంది.

**భారతదేశంలో మేడే: శ్రమ గౌరవం**

భారతదేశంలో మేడే తొలిసారి 1923లో చెన్నైలో జరుపుకోబడింది. లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందూస్తాన్ నాయకత్వంలో మలయపురం సింగరావేలు చెట్టియార్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
కార్మిక సంఘాలు: అప్పటి నుండి కార్మిక సంఘాలు మేడేని ర్యాలీలు, సమావేశాలతో జరుపుతూ, కార్మిక హక్కుల కోసం పోరాడుతున్నాయి. బ్రిటిష్ పాలన కాలంలో, స్వతంత్ర భారత దేశంలో అనేక హక్కులు సాధించాయి.
స్వాతంత్ర్య సమరంలో:
స్వాతంత్ర్యోద్యమంలో కార్మికులు తమ ఐక్యతతో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నిలిచారు. మేడే ఈ స్ఫూర్తిని మరింత బలపరిచింది.
సమకాలీన పోరాటం: నేడు భారత కార్మికులు అసంఘటిత రంగంలో దోపిడీ, కొత్త కార్మిక చట్టాల (2020) వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు. మేడే వారి గొంతుకు బలం చేకూరుస్తోంది.



**ఆధునిక మేడే: కొత్త సవాళ్లు, నినాదాలు**

మేడే నేడు కేవలం 8 గంటల పని దినం కోసం మాత్రమే కాదు, సమకాలీన సవాళ్లను ఎదుర్కొనే వేదికగా మారింది:
)ఆటోమేషన్: యంత్రాలు, సాంకేతికత వల్ల ఉద్యోగాలు కోల్పోతున్నాయి.
)గిగ్ ఎకానమీ: డెలివరీ వర్కర్లు, క్యాబ్ డ్రైవర్లు న్యాయమైన వేతనం, భద్రత కోసం పోరాడుతున్నారు.
)అసమానతలు: ఆర్థిక అసమానతలు, అసంఘటిత రంగంలో దోపిడీ పెరుగుతున్నాయి. లింగ వివక్ష, సామాజిక వివక్ష కొనసాగుతున్నాయి.
కార్మిక చట్టాలు: భారతదేశంలో 2020లో ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలు కార్మిక హక్కులను హరించే విధంగా ఉన్నాయి.
మేడే ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు కార్మికులను ఐక్యం చేస్తూ, రాజకీయ, సామాజిక ఉద్యమాలతో ముడిపడి సామాజిక న్యాయం కోసం పోరాటానికి చిహ్నంగా నిలుస్తోంది.

**మేడే ప్రాముఖ్యత: శ్రమ గౌరవం, ఐక్యత**

మేడే కార్మికుల శ్రమను, త్యాగాలను గుర్తుచేస్తూ, సమాజంలో వారి విలువను పెంచుతుంది. దీని ప్రాముఖ్యతను కొన్ని పాయింట్లలో చూద్దాం:
త్యాగాల గౌరవం: కార్మికుల పోరాట చరిత్రను, త్యాగాలను స్మరించేలా చేస్తుంది.
కార్మిక ఐక్యత: సమిష్టి శక్తిని ప్రదర్శిస్తూ, కార్మికులను ఐక్యంగా ఉద్యమించేలా ప్రేరేపిస్తుంది.
సంఘీభావం: దోపిడీ, అణిచివేతకు గురవుతున్న కార్మికుల పట్ల సంఘీభావాన్ని ప్రకటిస్తుంది.
చైతన్యం: కార్మిక హక్కులు, సామాజిక న్యాయం గురించి అవగాహన కల్పిస్తుంది.
పోరాట స్ఫూర్తి: శ్రమ దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటానికి స్ఫూర్తినిస్తుంది.
మేడే ఒక సామెతలా చెప్పాలంటే, "చీమల శ్రమ లేనిదే పుట్ట నిలవదు" అన్నట్లు, కార్మికుల శ్రమ లేకుండా సమాజం నడవదని గుర్తుచేస్తుంది.

**మేడే – ఒక స్ఫూర్తి జెండా**

మేడే కేవలం సెలవు దినం కాదు, కార్మికుల శ్రమ గౌరవాన్ని, ఐక్యతను, సామాజిక న్యాయాన్ని గుర్తుచేసే జెండా. హేమార్కెట్ స్క్వేర్లో రక్తంతో రాసిన చరిత్ర నుండి భారత వీధుల్లో నినదించే కార్మిక గొంతుల వరకూ, మేడే కార్మికుల పోరాట స్ఫూర్తిని రగిలిస్తోంది.
ఈ రోజు, ఆటోమేషన్, గిగ్ ఎకానమీ, అసమానతల సవాళ్ల మధ్య, మేడే మనల్ని ఐక్యం కావాలని, న్యాయం కోసం పోరాడాలని పిలుపునిస్తోంది.
రండి, ఈ మేడే కార్మిక గౌరవాన్ని గుండెల్లో నింపుకుని, న్యాయమైన సమాజం కోసం కలిసి నడుద్దాం! హేమార్కెట్ త్యాగాల స్ఫూర్తిని రగిలించి, కొత్త శకం కోసం పోరాడదాం!

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ, మే 01, (సాక్ష్యం న్యూస్):
ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని చిల్పూర్ మండల పరిధిలోని రాజవరం గ్రామ పంచాయతీల్లో



ఎంపీసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్లి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం రాగానే, కాంటాలు త్వరగా పూర్తిచేసి, వేగవంతంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఎక్కువ రోజుల వరకు కేంద్రాల్లోనే నిల్వ చేయకూడదని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో వెంటవెంటనే వివరాలను నమోదు చేయాలని సూచించారు. తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో గన్ని సంచులు, తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలని, రైతులు



ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. అనంతరం స్థానిక మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పీహెచ్సీలో నిరుపేదలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల వైద్య సేవల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని, మండల పరిధిలో గల (8) ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని, రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మాధవీ లత, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఎంపీఓ మధుసూదన్, ఎంఏఓ నజీరుద్దీన్, ఏపీఎం రమేష్, వైద్యాధికారి కుషాలి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను ఆదుకునే బాధ్యత మాదే

### ఇసుక కొరత లేకుండా చేశాం
### శ్రీసిటీ, కర్నూలుతో ఆస్పత్రుల నిర్మాణం
### నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు

నెల్లూరు,మే1(సాక్ష్యం): కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్మికులకు వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీ సిటీ, కర్నూలులలో ఆసుపత్రులను నిర్మిస్తున్నామన్నారు. గతంలో ఇసుక దొరకకపోవడంతో కార్మికుల చాలా ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పిస్తోందని సీఎం పేర్కొన్నారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికపై మాట్లాడారు. ఈ రోజు మే డే. ఈరోజున కార్మికులు, కష్టజీవులు గుర్తుకొస్తారు. కార్మికులను దోపిడీ చేనేకుండా అనునిత్యం వారి తరఫున పోరాడి వారికి న్యాయం చేయడానికి పునరంకితమవుతాం. మన రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కార్మికులు ఎక్కువ ఉన్నారు. ఇందులో వ్యవసాయంపై ఆధారపడిన వారే అధికం. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను కల్పిస్తోంది. భవన నిర్మాణరంగంలో మహిళా కార్మికులే అధికంగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ జెండాలో కార్మికుల కోసం చక్రాన్ని పెట్టారు. దానిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళుతున్నాం. కేంద్ర రాష్ట్రాలలోని ఎన్డీఏ ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్నాయి. గతంలో ఇసుక దొరకకపోవడంతో కార్మికుల చాలా ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నాం. దీని వల్ల సులభంగా ఇసుక దొరుకుతోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. నిర్మాణ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నాం. నాలా చట్టాన్ని కూడా రద్దు చేశా. భవనాల నిర్మాణ అనుమతులలో ఎన్నో మార్పులు తీసుకువచ్చాం. కార్మికులకు వైద్య సేవల కోసం గుంటూరు, శ్రీ సిటీ-, కర్నూలులలో ఆసుపత్రులను నిర్మిస్తున్నాం. ఎంఎస్ఎంఈ పార్కులలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పరిశ్రమలకు అవసరమైన భూముల సమీకరణకు రైతులు సహకరిస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు జాతికి రాజధాని ఉండాలని అమరావతికి రూపకల్పన చేశాం. అమరావతిలో 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చారు. ప్రభుత్వ ఖర్చు లేకుండా రాజధానిని నిర్మిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## నేడు అమరావతి పునర్నిర్మాణ సభ

58 వేల కోట్ల విలువైన పనులకు మోడీ శంఖుస్థాపన

భారీగా ఏర్పాట్లు చేసిన కూటమి ప్రభుత్వం

మధ్యాహ్నం 12కల్లా సభాప్రాంగణానిరి బస్సుల రాక

సభికులకు బస్సుల్లోనే మంచినీరు, ఆహారం అందచేత

మరోమారు అధికారులతో సమీక్షించిన మంత్రుల బృందం

అమరావతి,మే1(సాక్ష్యం):
ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం గురువారం జరగనుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా ఇది ప్రాంభం కానుంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన కేవలం గంటా 25 నిమిషాలు పాటు ఉండనుంది. ఈ సందర్భంగా 58 వేల కోట్ల విలువైన పనుల శంఖుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధాని మోడీ చేతుల మీద జరగనున్నాయి. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ కలెక్టరేట్లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోడీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి దిశానిర్దేశర చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్,



పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ప్రధానంగా ట్రాఫిక్ రోడ్లు, వర్షం వస్తే వచ్చే ఇబ్బందులపై దృష్టి పెట్టాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు ఇచ్చారు. అమరావతి పునఃనిర్మాణ పనులు పెద్ద ఎత్తున ప్రారంభం కానున్న వేళ రాజధానికి తరలివచ్చే వారి కోసం ప్రభుత్వం రవాణా వసతిని కల్పిస్తోంది. ఇందుకోసం ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు, ఆర్టీసీ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఎక్కువ మంది రానున్నారు. సభకు 6600 బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బస్సులో 120 ఆహార పొట్లాలు,100 అరటి పండ్లు, 120 నీటి సీసాలు, 60 ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, 60 మజ్జిగ ప్యాకెట్లు ఉంటాయి. బస్సులు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు సభకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించారు. దారిలో అల్పాహారం, సభకు వచ్చే సమయానికి భోజనం చేసి ప్రాంగణంలోకి చేరుకుంటారు. సభ నుంచి ప్రజలు తిరిగి బస్సు వద్దకు వచ్చే సమయానికి రాత్రి డిన్నర్‌కు సంబంధించిన ఆహారం ఆయా బస్సుల వద్దకు చేర్చే బాధ్యత పౌరసరఫరాల శాఖ తీసుకుంది. సభకు ఎలాంటి వాటర్ బాటిళ్లు తీసుకు రాకూడదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కిచిడి, చట్నీతో పాటు- ఒక ఆరెంజ్ పండు అందరికీ అందిస్తారు. తిరుగు ప్రయాణంలో దారిలోనే డిన్నర్ ముగించుకుని ఇంటికి చేరుకుంటారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మార్గ మధ్యలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. సభాప్రాంగణంలో ప్రతి గ్యాలరీలోనూ ఆరుగురితో కూడిన వైద్య బృందం ఉంటుంది. ఎవరైనా అస్వస్థతకు గురైతే ఎక్కడికి తరలించాలో గ్యాలరీ ఇంఛార్జ్ అధికారి సమన్వయం చేసుకుంటారు. మెడికల్ క్యాంప్ల ఏర్పాటు కూడా జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. ప్రధాని మోడీ అమరావతి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

### పలకరిస్తూ..పెషన్లు పంచిన కలెక్టర్

విజయవాడ,మే1( ): ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని రామలింగేశ్వరనగర్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దాయనా బాగున్నారా.. పెన్షన్ సమాయానికి అందుతోందా?, ఆరోగ్యం ఎలా ఉంది? ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? అంటూ లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,28,388 పెన్షన్లకు రూ. 98.14 కోట్లు- మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా సమాజం నుంచి పేదరికాన్ని దూరం చేయడం, నూరు శాతం అక్షరాస్యత, తలసరి ఆదాయాన్ని గణనీయంగా పెంచడం, ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రోత్సహించడం.. ఇలా పూర్తిస్థాయిలో పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలిపారు.

# రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తా

### మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణించాలి
### యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి
### 175 నియోజకవర్గాల్లో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు
### ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
### నెల్లూరు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు బాబు ప్రారంభం

నెల్లూరు,మే1(సాక్ష్యం):
రైతుల్ని పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలని, దీనిని సాధించేందుకు అండగా ఉంటామన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలని, మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని అన్నారు. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదే అని, పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలిని .. ఉద్యోగాలు చేయడం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువత ఎదగాలని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు- చేసిన ప్రజావేదికపై సీఎం మాట్లాడారు. అమరావతిలో భూములు ఇచ్చిన వారికి ప్లాట్లను అభివృద్ధి చేసి ఇస్తున్నాం, దీనివల్ల వారు కోటీశ్వరులు అవుతారు. ఎన్నో విద్యా సంస్థలకు భూములు ఇచ్చాం. నేను చేపట్టిన ఎన్నో ప్రాజెక్టులకు సంబంధించి ఏ రైతుకూ అన్యాయం చేయలేదు. అభివృద్ధిని సహించలేని కొందరు ఇబ్బందులు పెడుతున్నారు. నెల్లూరు జిల్లాలో తరతరాలుగా వెనుకబడిన యానాది కుటుంబాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో చిన్న,





మధ్య తరహా పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటిలో పరిశ్రమలను తీసుకువస్తాం. వ్యవసాయం తర్వాత పారిశ్రామిక రంగంలో కూడా ఉపాధి అధికంగా లభిస్తుందన్నారు. ఈ పార్కులలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం. గతంలో నేను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చాను. దానివల్ల ఎందరికో ఉద్యోగాలు వచ్చాయి. ప్రస్తుతం ఏఐ వచ్చింది, భవిష్యత్తు కూడా దీనికే ఉంటు-ంది. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ కింద అమరావతిలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతపురంలలో రీజనల్ హబ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యా సంస్థలను, పరిశ్రమలను అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఎందరికో ఉపాధి వస్తుంది. యువత ఆలోచనా విధానంలో మార్పు రావాలి. విదేశాల్లో తెలుగువాళ్లు వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలి. దీనిని సాధించేందుకు అండగా ఉంటాం. సింగల్ విండో కింద రుణాలు, సబ్సిడీ ఇస్తాం. పారిశ్రామిక రంగంలో కొత్త విధానానికి శ్రీకారం చుట్టాం. పరిశ్రమల్లో ఉత్పత్తుల మార్కెటింగ్ కు కూడా ప్రభుత్వం సహకారం అందిస్తుంది. పారిశ్రామిక పార్కులలో పరిశ్రమలను తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం. పారిశ్రామికవేత్తలను ఎవరూ బెదిరించకుండా చూసుకోవాలి. ఒక్కో పార్కుకు రూ.10-15 కోట్ల మేర నిధులు ఇస్తాం. వీటితో పాటు- ఐదు నుంచి పది ఎకరాలలో నానో పార్కులను కూడా ఏర్పాటు చేస్తాం. రైతులు కూడా పారిశ్రామికవేత్తలుగా మారవచ్చు, అదే మా లక్ష్యం అని సీఎం అన్నారు. మహిళలు కూడా పరిశ్రమలు పెట్టి ఆదాయాన్ని ఆర్జించాలి. మహిళలను కూడా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. రాష్ట్ర రాజధాని ఏదంటే ప్రజలు మా అమరావతి అనే చెప్పుకోవాలి. రామయ్య పట్నం పోర్ట్ వద్ద పరిశ్రమలు వస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. దగదర్తిలో విమానాశ్రయ పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. రాయలసీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుస్తాం. ఇలా రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలనేదే నా ఆలోచన. ఆత్మకూరు నియోజకవర్గానికి సోమశిల నీటిని ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. తెలుగుదేశం పార్టీ జిల్లాలో చాలా కార్యక్రమాలు చేసింది. అందువల్లే నెల్లూరులో పది స్థానాల్లోనూ టీడీపీని గెలిపించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలను ఆత్మకూరులో పెడతాం. అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలి, పేదల జీవితాల్లో మార్పు రావాలి. పెన్షన్లను కూడా పెంచాం, విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లను కూడా పెంచిన పార్టీ టీడీపీనే. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వనన్ని పింఛన్లను మన రాష్ట్రం ఇస్తోందని సీఎం చెప్పుకొచ్చారు. ఇకపోతే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా..నా రాజధాని అమరావతి అని ప్రతి ఒక్కరు చెప్పుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించారు. అలాగే వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు. 14 ఎఫ్ఎఫ్‌సీలు,25 ఎంఎస్ఎంఈ పార్కులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దగదర్తిలో త్వరలోనే ఎయిర్ పోర్టు పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేస్తామన్నారు. పోర్టులు,రైల్వే లైన్లు, నేషనల్ రోడ్లు వస్తాయన్నారు. ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయి. ఇంకా పరిశ్రమలు వస్తాయన్నారు. సోమశిల నీరు ఆత్మకూరుకి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి ఆనం, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితేనే పనివిలువ తెలుస్తుంది

### ప్రతి ఒక్కరూ కష్టపడే అవకాశం ఉండాలి
### యువత వ్యవసాయరంగంలో రాణించాలి
### ఉపాధి హామీ పతకం మనకు గొప్పవరం
### ఉపాధిశ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్

అమరావతి,మే1(సాక్ష్యం):
ఉపాధి హామీ పథకం దేశానికి, రాష్ట్రానికి ఒక వరమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తమ ప్రభుత్వంలో శ్రామికులకు గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పేదలు, శ్రామికుల కష్టాన్ని దోచుకుని దాచుకున్నారని ఆరోపించారు. మేడే సందర్భంగా గురువారం మంగళగిరిలో ఉపాధి శ్రామికులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుంచి ఉపాధి శ్రామికులు హాజరయ్యారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన వారిలో వివిధ జిల్లాల నుంచి పది మంది అధికారులను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఉపాధి శ్రామికులతో ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కష్టపడడం నేర్చుకోవాలని, వ్యవసాయంలో యువత శిక్షణ పొందాలని అన్నారు. అలాగే ఉపాధిని వ్యవసాయానికి జోడించాల్సి ఉందన్నారు. ఉపాధి శ్రామికులు మాటలు వింటే ఆనందం కలిగించిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధి పనుల ద్వారా పేదలకు ఆసరా కలుగుతుందని చెప్పారు. మొగల్తూరులో తమకు ఉన్న రెండు ఎకరాల పొలం అమ్మేసుకున్నామని గుర్తుచేశారు. తర్వాత ఎనిమిది ఎకరాలుకొని .. తాను వ్యవసాయం చేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. శ్రమ , కష్టం విలువ తనకు తెలుసునని పవన్ కల్యాణ్ అన్నారు. ఉపాధి కూలీ పదం తొలగించి ఉపాధి శ్రామికులంగానే పిలుస్తామని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు, మీడియా కూడా ఈ శ్రామికులు పదం వాడాలని విజ్ఞప్తి చేశారు. ఇరవై ఏళ్ల వయసులో ఏం చేయాలో తనకు తెలిసేది కాదన్నారు. ఆ తర్వాత తనవంతుగా శ్రమ ఆయుధంగా



ముందుకు సాగానని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని తెలిపారు. శ్రామికులకు ఎంత మంచి చేయగలమో ఆలోచన చేస్తున్నామని అన్నారు. తమ మీద నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు. మూగ జీవాల రోదన కూడా ఉండకూడదనేది తమ ఉద్దేశమని చెప్పారు. గజేంద్ర మోక్షం తరహాలో పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది మూగ జీవాల గొంతు తడుపుతున్నారని అన్నారు. తాము అదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో వారు పని చేస్తున్నందుకు అభినందిస్తున్నానని తెలిపారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని ఆరోపించారు. మద్యం నిషేధిస్తామన్న వారు మద్యాన్ని ఏరులై పారించారని విమర్శించారు. పేదలు, శ్రామికులు కష్టాన్ని వైసీపీ ప్రభుత్వం దోచుకుని దాచుకుందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలను గాడిలో పెట్టి పాలన సాగిస్తున్నామని పవన్ కల్యాణ్ చెప్పారు. పల్లెల అభివృద్ధి దేశాభివృద్ధికి పట్టు-గొమ్మలని ఉద్ఘాటించారు. అందుకే పల్లె పండుగ పేరుతో రూ.377.37 కోట్లతో గోకులాలను పూర్తి చేశామని తెలిపారు. ప్రతి రైతుకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. 13,500 పశువుల తొట్టేల కోసం రూ. 60 కోట్లు- ఖర్చు పెట్టామంటే అది శ్రామికుల కష్టం వల్లేనని చెప్పారు. నాలుగు వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేశామని అన్నారు. మరో నాలుగు వేల కిలోమీటర్ల రోడ్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. డోలీ వెళ్లే ప్రాంతాల్లో రోడ్లు వేసి అంబులెన్స్‌లు వెళ్లేలా చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు విజన్‌తో మోదీ సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. మొగల్తూరులో ప్రధాని జీవన్ జ్యోతి గురించి తెలియదని పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కరోజే వారందరికీ వర్తించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎండ తీవ్రత వల్ల చాలా మంది ఇబ్బందులు పడతారని అన్నారు. కార్మికులకు 11 గంటల్లోపు పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పనులు పెండింగ్‌లో ఉంటే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి చోట నీడనిచ్చేలా చిన్న పాకలు ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ఉన్న పరిస్థితులు బట్టి నీడ పట్టు-న ఉండేలా పని ప్రాంతాల్లో చూసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు కూడా అందుబాటు-లో ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలను సీఎం చంద్రబాబు పెంచారని గుర్తుచేశారు. శ్రామికులు ప్రమాద భీమా కోసం బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నామని అన్నారు. ప్రధాని మోదీ నిర్దేశకత్వర, చంద్రబాబు నాయకత్వంలో ఉపాధి హామీ శ్రామికులు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు త్వరలో పూర్తి చేస్తాం. మనిషికి విల్ పవర్ ఉండాలి. దారిద్యం÷-ర పేరుతో ఎప్పుడూ పనులు ఆగకూడదు. పనిచేసే వాళ్లు ముందు ఉంటే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుంది. నేను అయినా పని చేయడంలో ఎప్పుడూ ముందుంటా. పనిచేసే వారికి ముందు గౌరవం ఇవ్వాలి. మనకి కొన్ని జిల్లాల్లో చాలా దుర్భిక్షం ఉంది. రక్షిత నీరు ఇప్పుడు చాలా ప్రాధాన్యంగా మారింది. జలజీవన్ మిషన్ కింద రూ. 29 వేలకోట్లకు అనుమతి ఇచ్చారు. 2028 వరకు ఈ పనులు పూర్తి చేస్తాం. ఇంకా రూ.57 వేలకోట్లు- మనకి అవసరం ఉంటు-ంది. కేంద్రం నిధులు లేకపోతే మన రాష్ట్రం నడపలేమా. నిన్న సమీక్షలో ఈ అంశాలపై ఉన్నత స్థాయిలో చర్చించాం. డిప్యూటీ- సీఎం , ఇతర అధికారులు మానిటరింగ్ చేసేలా వార్ రూమ్ పెట్టాలని చెప్పాం. ఏపీలో పడే వర్షం వల్ల వచ్చే నీరు ఎలా సద్వినియోగం చేయాలనే దానిపై ఆలోచనలు చేయాలి. ఎన్నికల్లో గెలవడం కోసం వార్ రూమ్‌లు పెడుతున్నాం. కానీ మాకు ఓట్లకన్నా.. ప్రజల కష్టం తీర్చడమే ముఖ్యం. మంచి నీటి సమస్య తీర్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఫిల్టర్ బెడ్స్ చాలా దారుణంగా ఉన్నాయంటే... అది బాధ్యత రాహిత్యం 13,326 పంచాయతీల్లో వీటిపై దృష్టి పెట్టాలని చెప్పాం. ఆర్వో ఎ÷-లాంట్‌తో నీటి వ్యాపారం చేస్తున్నారు. అందులో ప్రమాణాలు ఎవరూ పాటించడం లేదు. దీనిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి... మంచి నీరు అందించేలా చూడాలి. వాటర్ వార్ రూమ్స్‌ను జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు- చేయాలి. నీటి పరిరక్షణపై ప్రజలకు అవగాహన కలిగించేలా ప్రచారం చేయాలి. నీటి విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోండి.. నీటిని వృథా చేయకండని పవన్ కల్యాణ్ సూచించారు. ఉపాధి హామీ పథకంలో ఎంపిక చేసిన అధికారి శశిభూషణ్ మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతోమందికి ప్రభుత్వం ఆసరా కల్పిస్తుందని తెలిపారు.మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకుంటూ ఉపాధి పొందే అవకాశం ఉంటు-ందని చెప్పారు. ఏపీలో ఆదర్శవంతంగా ఉపాధి హామీ పథకం కొనసాగుతుందని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచనలతో ఈ పథకంలో చాలా మార్పులు చేశామని తెలిపారు. మొక్కుబడి పనులు కాకుండా ఫలితాలు కనిపించే పనులు చేపట్టామని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయడం ద్వారా అభివృద్ధి కూడా ఆవిష్కృతమవుతుందని తెలిపారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు రూ. 86 వేల కోట్లు- ఖర్చు అయితే.. ఏపీలోనే రూ. 10వేల కోట్లు- ఖర్చు అయ్యాయని అన్నారు. వచ్చే ఏడాది మరింత ఆదర్శంగా ఉండేలా ఏపీలో పనులు చేపట్టి, అభివృద్ధి చూపిస్తామని అధికారి శశిభూషణ్ వెల్లడించారు.

## అమరావతి పునరుజ్జీవం మన అదృష్టం

### గన్నవరం నేతలతో మంత్రి అనిత సమీక్ష

విజయవాడ,మే1(సాక్ష్యం): అమరావతికి మళ్లీ పునరుజ్జీవం జరగడం మన అదృష్టమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 2019 నుంచి 2024 వరకు అమరావతిని నాశనం చేశారని మండిపడ్డారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా ప్రారంభమైన అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి గురించే పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు మళ్లీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎంగా నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణం జరగడం ఇది



చాలా శుభ సూచకమని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమరావతి పర్యటన సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి వస్తున్నారని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్రంలో గన్నవరానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉందని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని కేసులు పెట్టిన మళ్లీ తెలుగు దేశం పార్టీకే అధికారాన్ని పట్టం కట్టారని గుర్తుచేశారు.

## మేడే స్ఫూర్తితో పోరాడాలి

సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం. సాగర్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
మేడే స్ఫూర్తితో కార్మికులు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాడాలని సీఐటీ యూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం. సాగర్ పిలుపునిచ్చారు. గురువారం మేడే సందర్భంగా రంగశాయిపేట వరంగల్, సంగెం మండల కేంద్రంలో జరిగిన మేడే ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోరాడి



సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ పాలనలో కాపాడుకోవలసిన గత్యంతరం ఏర్పడిందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను దొడ్డిదారిలో ఆమోదించుకొని అమలు చేయజూస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకురావడం యాజమాన్యాల కొమ్ము కాయడమే అన్నారు. లేబర్ కొడ్స్ అమలయితే కార్మికులు సంఘం పెట్టుకోవడానికి సమ్మె చేయడానికి హక్కులు కఠినతరం అవుతాయన్నారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా అన్ని ఉద్యోగ, కార్మిక సంఘాల ఆద్వర్యంలో మే 20 న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు రవి కుమార్ సాయిలు రఘుపతి స్వప్న యాకయ్య డీ రాజు శ్రీనివాస్ బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా పోరాటాలే శరణ్యం

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
వినాశనకర విధానాలతో ప్రజలను దోచుకునే నియంతృత్వ పాలనకు చరమగీతం తప్పదని అందుకు ఎర్ర జెండా పోరాటాలే శరణ్యమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యాలయం ఓంకార్ భవన్ లో పార్టీ జిల్లా కార్యదర్శి మేడే జెండాను ఎగురవేశారు.




ఈ సందర్భంగా నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన చికాగో కార్మికుల పోరాటం ప్రపంచ కార్మికుల హక్కుల పోరాటాలకు దిక్సూచిగా నిలిచిందని ఆ పోరాట స్ఫూర్తితో వెలసిన ఎర్రజెండా కష్టజీవుల హక్కుల కోసం మార్క్సిజం లెనినిజం పునాదుల మీద సమ సమాజ స్థాపన కోసం ముందుకు సాగుతున్నదని ఈ క్రమంలో దేశంలోని మోడీ ప్రభుత్వం సాగిస్తున్న మతోన్మాద నియంతృత్వ పాలన వ్యతిరేకంగా రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ శ్రమకు తగిన ఫలితంగా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల ఐక్యత కోసం ఎంసిపిఐ(యు) నిరంతరం కృషి చేస్తుందని ఆర్ ఎం పి ఐ మరియు ఇతర కమ్యూనిస్టులతో కలిపి కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీగా ఏర్పడి దేశంలో పనిచేస్తుందని భవిష్యత్తులో అన్ని కమ్యూనిస్టు పార్టీలను కార్మిక ప్రజా సంఘాలను ఐక్యం చేసేదిగా తమ వంతు కృషిని కొనసాగిస్తుందని తెలిపారు. దోపిడీకి వ్యతిరేకంగా రాజకీయాలకతీతంగా కష్టజీవులు కదిలి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలి బాబురావు జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర నాయకులు ఐతం నాగేష్ అప్పనపురి నర్సయ్య రాయినేని ఐలయ్య జటబోయిన నరసయ్య మాలి ప్రభాకర్ ఎగ్గని మల్లికార్జున్ నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
వేసవి ఉచిత క్రీడా శిబిరాలను చిన్నారులు, క్రీడాకారులు సద్వినియోగం



చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా యువజన, క్రీడాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను గురువారం జిల్లా కేంద్రంలోని ఓ సిటీ స్టేడియంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు తమకు నచ్చిన క్రీడా అంశాన్ని ఎంపిక చేసుకొని అందులో రాణించాలన్నారు. మే 1 నుండి జూన్ 6 వరకు జరిగే వివిధ క్రీడా అంశాల్లో కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పర్యవేక్ష ణలో మెలకువలు నేర్చుకొని ఆటలో రాణించాలన్నారు. అనంతరం శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 10 గ్రామీణ ప్రాంతాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడా శిక్షణలతో పాటుగా అర్బన్ (పట్టణ) ప్రాంతాలకు సంబంధించిన పిల్లలను కూడా క్రీడారంగంలో ప్రవేశం కల్పించి అటు శారీరకంగా ఇటు మానసికంగా దృఢంగా ఉండేలా తయారు కావాలనే ఉద్దేశంతో స్థానిక ఓ సిటీ స్టేడియంలో ఒలంపిక్‌లో గుర్తింపు ఉన్న ఖోఖో, క్రికెట్ మరియు జూడో క్రీడా అంశాల్లో కోచ్‌లు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా కలిగే ప్రయోజనాలు , ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని కలెక్టర్ అన్నారు. వేసవి సెలవులలో ఉన్న సమయాన్ని సక్రమమైన ప్రణాళికతో క్రీడలలో చేరాలన్నారు. ఈ సందర్భంగా అర్బన్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల శిక్షకులకు క్రీడా సామగ్రిని జిల్లా కలెక్టర్ చేతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, తహసీల్దార్ ఇక్బాల్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాష్ యాదవ్,ఓయాసిస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పరంజ్యోతి , జెఎన్టియు స్పోర్ట్స్ బోర్డ్ కన్వీనర్ దిలీప్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ సంజీవ్ , క్రీడాకారులు తల్లిదండ్రులు వాకర్స్ పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో దోపిడీ పాలకవర్గాలపై తిరగబడండి

ఖానాపురం మే1 (సాక్ష్యం న్యూస్ ) :
మేడే స్ఫూర్తితో దోపిడీ పాలకవర్గాలపై తిరగబడాలని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కళ్లెపు వెంకటయ్య అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్ నగర్ లో సీపియం అద్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎర్రజెండాను ఎగురవేసిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కళ్లెపు వెంకటయ్య మాట్లాడుతూ ఆనాడు అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని దినాన్ని రద్దు చేయాలని నిరసిస్తూ విరోచితంగా పోరాడిన చికాగో వీరులు చిందించిన రక్తం సాక్షిగా ఎరుపెక్కిన ఎర్రజెండా ఆనాటి నుండి నేటి వరకు హక్కుల కోసం పోరాడి ఎన్నో కార్మికుల హక్కులు సాధించుకుందన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాధించుకున్న హక్కులు కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు మారుస్తూ పార్లమెంట్ లో జీవో చేసిందని ఎంతటి దుర్మార్గపు పాశవికమైన ప్రభుత్వం మరొకటి లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వాలకు కార్మిక వర్గం కర్షక లోపం కలిసి బుద్ధి చెప్పిన నాడే ఈ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పిలుపునిచ్చారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయకుండా ఆ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి వారికి




ధారాధత్తం చేస్తూ బిజెపి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని విమర్శించారు. విమానయానం బొగ్గు బిఎస్ఎన్ఎల్ బ్యాంకింగ్ సెక్టార్లను దేశంలోని ఖనిజ సంపదలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ ఈ దేశాన్ని బీజేపీ ప్రభుత్వం లూటీచేస్తుందని దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేయకుండా రైతాంగం గిట్టుబాటు ధరల కోసం రోడ్డు ఎక్కితే , హక్కులను అడిగితే అణిచివేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరికి ఒకరు తీసి పోకుండా వ్యవహరిస్తున్నాయని అన్నారు. దేశంలోని కష్టజీవులు శ్రామికులు వారు చేసిన శ్రమకు ఫలితం అడుగుతే వారికి బిక్షం వేసినట్టుగా సంక్షేమ పథకాలు మాత్రమే ఇచ్చి వారి ఓట్లను కొల్లగొట్టి దేశంలోనే లక్షల కోట్ల సంపాదన పెట్టుబడిదారీ చేతుల్లో పెట్టి ఈ దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులకు వారు అనుసరిస్తున్న విధానాలకు ప్రజలే సరైన బుద్ధి చెప్పాలని అన్నారు.
ఈ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతం పేరుతో అనేక దాడులు దౌర్జన్యాలు జరిగాయని మతాలకు మతాలకు మధ్య చిచ్చుపెట్టి దేశ ఐక్యతకు నష్టం చేస్తూ ప్రజా సమస్యల నుండి మతం పేరుతో పారిపోయే బిజెపికి ప్రజలు భవిష్యత్తులో గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ దేశంలో అనేక సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న గిరిజన గిరిజన రైతులు అనేక ఇబ్బందులు పడుతూ పంటలు పండిస్తున్నారు. బిజెపి ఈ పదకొండు సంవత్సరాల కాలంలో దేశంలోని ఒక రైతుకు కూడా హక్కు పత్రం ఇవ్వలేదని అలాగే దేశంలోని ఆదివాసులపై వారి హక్కులు అడిగితే వారిని కాల్చిపడేస్తూ అణిచివేస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోని ఎస్సీ ఎస్టీలు బీసీలు పేదలు వీరి సమస్యలను పట్టించుకోకుండా బిజెపి పరిపాలన కొనసాగిస్తుందన్నారు. బిజెపి పరిపాలన ధృతరాష్ట్ర కౌగిలి లాంటిదని దేశంలోని సెక్యులర్ పార్టీలమని చెప్పుకునే కొన్ని ప్రాంతీయ పార్టీలు బిజెపికి అంటగాగుతూ ఆయా రాష్ట్రాల్లో ఆ పార్టీలో ఉన్నటువంటి పెట్టుబడిదారుల ఆస్తులను వేల కోట్ల నుండి లక్షల కోట్లకు పెంచుకుంటూ పోతున్నారు. తప్ప ప్రజా సమస్యల్ని పట్టించుకోవడంలేదని అందుకే ఇలాంటి బూర్జు భూస్వామ్యం పెట్టుబడిదారీ వర్గ స్వభావం కలిగిన పార్టీలకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు. రాబోయే రోజుల్లో ఎర్రజెండాను కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించే కమ్యూనిస్టులకు అధికారంఇస్తే తప్ప ఈ సమస్యలకు పరిష్కారం దొరకదని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య ముంజాల సాయిలు మండల నాయకులు బసవ బోయిన సోమయ్య ముంజల రమేష్ మద్దిఅశోక్ పబ్బోజు సత్యం గాదరి మల్లయ్య ముంజల శ్రీనివాస్ మన్నూరి సుధాకర్ శోభన్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

పోరాటం ద్వారానే హక్కులు కాపాడబడతాయి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా కేంద్రంలో సీపీఎం సిఐటియు ఆధ్వర్యంలో జనగామ




పట్టణంలో గురువారం రోజున వాడ వాడన వివిధ రంగాల కార్మికులు ఎర్ర జెండా ఎగురవేసి ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుండి నెహ్రూ పార్క్ కొరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కామాక్షి ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటాల సోమన్నలు పాల్గొని మాట్లాడుతూ అమెరికా నగరం చికాగో పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు 12 గంటల పని విధానం రద్దుయ్యే వరకు పోరాడి వేలది మంది కార్మికులు ఆత్మబలిదానం చేసిన రోజు మే 1 మే డే దినోత్సవం అని తెలిపారు. సమస్త ప్రజలకు మేడే శుభాకాంక్షలు అన్నారు.
కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం బ్రిటిష్ కాలం నాటి కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. సిఐటియు సిపిఎం నిరంతరం కర్మిక ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహిస్తుందని భూమి బుక్తి విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలియజేశారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని విఓఎ మధ్యాహ్న భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న




జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను, గ్రామీణ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి ఉపేందర్ బిట్ల గణేష్ ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య కళ్యాణం లింగం బూడిద ప్రశాంత్ మంగ బీరయ్య బోట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్ నాయకులు ఎండి దస్తగిరి రామావత్ నిత్య నాయక్ సురేష్ నాయక్ తాండ్ర ఆనందం మల్లేష్ రాజ్ రాగల అంజయ్య గుండె మల్లేష్ బూడిద అంజమ్మ ధరావత్ మహేందర్ భూనాద్రి వెంకటేష్ జయ సుధాకర్ రజిత వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు కాలువకు భూ సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :



గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం హనుమకొండ జిల్లా పరిధిలోని వేలేరు, భీమదేవరపల్లి మండలాల్లో భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, పరకాల నియోజకవర్గంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపు, జాతీయ రహదారుల నిర్మాణ పనులలో పూర్తి చేయాల్సిన వాటిపై హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ సంపత్ రావు, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.
ఆయా పనులకు సంబంధించిన పురోగతిని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భీమదేవరపల్లి, వేలేరు మండలాల పరిధిలో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను మే చివరి నాటికల్లా ప్రాథమిక డిక్లరేషన్ పూర్తి చేయాలని ఆర్డీవో రాథోడ్ రమేష్ ను ఆదేశించారు. అదేవిధంగా గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భాగంగా భూములు కోల్పోతున్న పరకాల దామెర శాయంపేట ఆత్మకూర్ మండలాల పరిధిలోని గ్రామాల నిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆర్డీవో నారాయణ ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా ఫీల్డ్ పనులను త్వరగా పూర్తిచేయాలని జాతీయ రహదారుల శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు విజయలక్ష్మి, జ్యోతి వరలక్ష్మి దేవి, జగన్మోహన్ రెడ్డి, సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే

బోయిన్ పల్లి మే 1 (సాక్ష్యం న్యూస్):
మే డే సందర్భంగా బోయిన్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్మికులు, నాయకులతో కలిసి బి ఆర్ టి యు జెండాను ఆవిష్కరించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేసి కార్మికుల హక్కులకు పోరాటం చేస్తామని శ్రమయేవ జయతే శ్రమ లేకుండా పెట్టుబడి సంపదను సృష్టించదు. శ్రమించే వాడే శ్రామికుడు. కొ రా్మ గా రా లో్ల



పనిచేసేవాడే కార్మికుడు. 1886లో చికాగో లో పని గంటలు తగ్గించాలని జరిగిన ఒక నిరసన ఊరేగింపు పై అమెరికా పోలీసులు కాల్పులు జరిపారు. కార్మికులు నెత్తురు పారింది. నాటి అమరులను తల్చుకుంటూ ప్రతీ యేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఆశ,అంగన్వాడి, ఆర్పి లో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్టు లేబర్స్ కి వేతనాల్లో జిఎస్టి పేరుతో జీతాలు తగ్గిస్తున్నారని, వాటర్ వర్కులలో పని చేసే కార్మికులకు సమాన పనికి వేతనాల్లో వ్యత్యాసం చూపిస్తున్నారని తెలిపారు. కార్మికుల హక్కుల సాధనకై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కంటెస్టెడ్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ గజ్జల నగేష్, బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభు ప్రభాకర్, వివిధ కంపెనీలో పనిచేసే కార్మిక సంఘం నాయకులు రవి చారి, సురేష్ ,సంతోష్, సిరాజుద్దీన్, కార్మిక సంఘాల సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అమినుద్దీన్ , డోలి రమేష్ శివకుమార్, భాగ్యనందు సుమన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కంటోన్మెంట్ మే 1 (సాక్ష్యం న్యూస్) :
అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా జెబిఎస్ బస్టాండ్ సమీపంలో కంటోన్మెంట్ బోర్డు కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్. వెట్టి చాకిరి నుంచి విముక్తి పొందడానికి కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా కార్మికుల దినోత్సవం జరుపుకుంటామని, కార్మికులు తమ హక్కులు, సమస్యల గురించి చర్చించుకునే రోజుగా ఈ కార్మికులు దినోత్సవాన్ని జరుపుకుంటారని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. వందేళ్ల క్రితం కార్మికులు చేసిన పోరాట ఫలితంగా ఎంతో మంది కార్మికుల త్యాగాల ఫలితంగా ఈనాడు కార్మికులకు రోజుకు 8 గంటల పని సమయం, ప్రతి ప్రాంతంలో సరైన వసతులు, కనీస వేతనం లాంటివి అందుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. దేశ అభివృద్ధిలో కార్మికులదే కీలకపాత్ర అని, వారి శ్రమతోనే అభివృద్ధికి బాటలు పడతాయని, అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని కొంత మంది




బడా పారిశ్రామిక వేత్తల కోసం కార్మిక చట్టాలను మార్చి మళ్లీ కార్మికులు రోజుకు 12 గంటల పని చేయాలని, పని ప్రదేశాలలో కనీస వసతుల కల్పన లాంటి విషయాలకు తూట్లు పొడుస్తుందని కార్మిక నాయకులు, ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని. అందుకే సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఇటీవలే రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో అసంఘటిత రంగంలోని గిగ్ వర్కర్లకు 5 లక్షల బీమా సౌకర్యం కూడా కల్పించిందని అన్నారు. వారి కోసం ప్రత్యేక చట్టాన్ని కూడా రూపొందిస్తుందని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను కూడా ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు.

## ఎర్త్ ఫౌండేషన్ జనగామ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బీసీ కమిషన్ సభ్యురాలు ఓయూ జేపీసీ బాల లక్ష్మీ

జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :

జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక ప్రెస్టన్ గ్రౌండ్ లో ఎర్త్ ఫౌండేషన్ గురువారం రోజున జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా బిసి కమిషన్ సభ్యురాలు ఓయూ






జేఏసీ బాల లక్ష్మీ గారు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం విశిష్ట అతిథులుగా ప్రజా వైద్యులు డాక్టర్ రాజమౌళి, జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భనుక శివరాజ్ యాదవ్, జనగామ ఆర్టిఏ మెంబర్ చిలివేరు అభి గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లాలో 10 గ్రామాలు దత్తత తీసుకొనుట ప్రక్రియలో భాగంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, దేశాభివృద్ధి జరగాలంటే వ్యక్తి అభివృద్ధి జనగాలని నమ్ముతూ విలువలు, నైపుణ్యం జల యువతను, విద్యార్థులను ఎర్త్ ఫౌండేషన్ తయారు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేయడానికి ఎర్త్ ఫౌండేషన్ కార్యక్రమాలు ఈరోజు ప్రారంభించడం జనగామ ప్రజలకు ఒక అదృష్టమని, రాబోయే రోజుల్లో తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ ముద్రబోయిన రాజు , సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, వి ఎస్ ఎఫ్ అధ్యక్షుడు నల్ల రాహుల్, సామాజిక వేత్త ప్రెస్టన్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్, ఉద్యమకారుడు యాసరపు కర్ణాకర్, ప్రపంచ రికార్డు హోల్డర్ మహ్మద్ అబ్బాస్, రుద్ర, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కూల గణన చేయడం దేశంలోనే ఒక గొప్ప రికార్డు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

దేశ వ్యాప్తంగా చేపట్టనున్న జన గణన తో పాటు కుల గణన ప్రక్రియ లో భాగంగా కుల గణన ప్రక్రియ వేగవంతం చేయాలని మాజీ ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ రాహుల్ గాంధీ కేంద్రంపై కులగణనపై పోరాటం చేసినందుకు కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయుటకు నిర్ణయించడం పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా గురువారం రోజున జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.. కార్యకర్తలు స్వీట్స్ పంపిణీ చేసి అనంతరం మాజీ ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ రాహుల్ గాంధీ గారికి మరియు తెలంగాణ రాష్ట్రం లో కుల గణన చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఇది ఏడాదిన్నరలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,యూత్ కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,మార్కెట్ డైరెక్టర్ బన్సీ నాయక్,టౌన్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధ గాని కృష్ణ,తుపాకుల రాములు,జనగామ వివిధ వార్డు అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్,మంతపురి ప్రకాష్, భూష పర్వతాలు,వుల్లెంగుల మధు,ఎండి అర్షద్,సోషల్ మీడియా నాంపల్లి అశోక్,శేఖర్ యాదవ్,అరవింద్ గౌడ్,నాయకులు బిరు సత్యనారాయణ,భక్క శ్రీనివాస్,బృంగి భాస్కర్ మేర్తాల ప్రభాకర్ నడిగొండ చంద్రం,మహిళా పట్టణ అధ్యక్షులు ఇస్తారు శ్రీలత,అండాలు,నవనీత,రాయిని రవికుమార్,ముక్కెర యాదగిరి,బండ సిద్ధప్ప, బబ్బూరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

దేశవ్యాప్తంగా కుల గణన జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం చిల్పూర్ మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి ఆదేశం మేరకు జనగామ జిల్లా బిజెపి అధ్యక్షులు సౌడ రమేష్ అన్నఆదేశం మేరకు గురువారం రోజున మండల కేంద్రంలో మోడీకి పాలాభిషేకం చేయడం ఈ కార్యక్రమంలో చిల్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ



జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రైవేట్ రంగంతోపాటు అన్ని అన్ని ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని. రాజ్యాంగంలో ఆర్టికల్ 246 ప్రకారం గణ అనేది కేంద్ర జాబితాలో 69 వ అంశంగా ఉందని అందువలన జన గణన కులగల బాధ్యత పూర్తి గా కేంద్రం పరిధిలో ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు వేశాల శ్రీనివాస్. ముక్కెర శ్రావణ్ యాదవ్. బిజెపి నాయకులు భూక్య అనిల్ నాయక్. తోట శ్రీనివాస్. కట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పెత్తందారుల చేతుల్లో.. బానిసలైన గిరిజనుల బ్రతుకులు..?

## అటవీ అధికారుల కుటుంబ సభ్యుల పేర్ల పై వందలాది ఎకరాలు కబ్జా..?

- పనికి ఓ రేటు..అంటున్న అవినీతి అటవీ అధికారుల నిఘా కరువు..?
- ఆర్ వో ఎఫ్ ఆర్ పట్టాల పంపిణీలో ఫోర్జరీలతో అటవీ సాగు..?
- అటవీ అధికారులు లంచాల మత్తులో 1/70 చట్టం అభాసుపాలు..?
- గిరిజనేతరులు అడవుల సాగుతో..పర్యావరణానికి హాని..?
- కంప నిధుల ఖర్చుల వివరాల పై అవినీతి మరకలు..?
- అడవుల్లో చెక్ పోస్టుల పేరుతో అక్రమ సంపాదన..?
- అటవీ అధికారుల తీరుతో వన్యప్రాణులకు, గిరిజనులకు అన్యాయం..?

**గిరిజనేతరులు అడవుల సాగులో అక్రమంగా వ్యవసాయం చేస్తూ,అటవీ ప్రాంతాలను నాశనం చేస్తున్నారు.వారు అటవీ భూములను సాగులోకి తెస్తున్నారని,పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు.గిరిజనేతరులు అటవీ భూములను అక్రమంగా సాగులోకి తెస్తుండటం గిరిజన సమాజంలో ఆందోళన కలిగిస్తోంది.రాజకీయ నాయకుల ప్రోద్బలంతో రెవెన్యూ అధికారులు గిరిజనేతరులకు రిజర్వ్ ఫారెస్ట్‌లో పట్టాలు జారీ చేస్తున్నారని,ఇది అటవీ శాఖ అధికారులకు తెలియకుండానే జరుగుతోందన్నారు.గిరిజనేతరులు అటవీ భూములను కొని,గిరిజనుల పేరిట భూములు కొనుగోలు చేస్తారని,ఇది అక్రమమని తెలిసినప్పటికీ బరితెగింపుతో, అటవీశాఖ అధికారుల సహకారంతో గిరిజనేతరులు యదేచ్ఛగా అడవులను ఆక్రమించుకొని సాగు చేస్తున్నారు.గిరిజనేతరుల అక్రమ సాగు వల్ల పర్యావరణం నాశనం అవుతోందని,ఇది అడవులకు, పర్యావరణానికి హానికరం అని గిరిజనులు వాపోతున్నప్పటికీ అటవీ శాఖ అధికారుల విధినిర్వహణలో లంచాల మత్తుతో ఆవగింజంతైన మార్పు రాకపోవడం శోచనీయం. అడవుల సంరక్షణ కొరకై మరిన్ని వివరాలతో పరిశీలిస్తే...**

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం :

భారతదేశంలోని అటవీ భూములలో మరియు వాటికి దగ్గరగా లక్షలాది మంది నివసిస్తున్నారు,కానీ వారి ఇళ్ళు,భూములు లేదా జీవనోపాధి పై వారికి చట్టబద్ధమైన హక్కు లేదు.కొంతమంది ప్రభుత్వ అధికారులకు అడవులు మరియు అటవీ నివాసులపై పూర్తి అధికారం ఉంది.ఫలితం..? అడవులు మరియు ప్రజలు ఇద్దరూ మరణిస్తున్నారు.ఈ చట్టం అటవీ నివాసుల హక్కులను గుర్తిస్తుంది మరియు పరిరక్షణను మరింత జవాబుదారీగా చేస్తుంది.భారతదేశంలోని అటవీ ప్రాంతాలలో,ప్రజలు ప్రజాస్వామ్యం,జీవనోపాధి మరియు గౌరవం కోసం పోరాడుతున్నారు.షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం,2006 ఆ పోరాటంలో ఒక సాధనం..ఈ చట్టం ప్రతి గిరిజన కుటుంబానికి 4 హెక్టార్ల భూమిని పంపిణీ చేస్తుంది.ఈ చట్టం భారతదేశంలోని అడవులన్నింటినీ నాశనం చేస్తుంది.ఈ చట్టం ద్వారా ప్రజలు అడవులను ఆక్రమించి నాశనం చేస్తారు.ప్రతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తారు మరియు దీనిని భూ కబ్జాకు ఉపయోగిస్తారు.ఈ చట్టం అడవుల నుండి అన్ని రక్షణలను తొలగిస్తుంది.జాతీయ ఉద్యానవనాలు మరియు అభయారణ్యాలలో ప్రజలను ఉండడానికి అనుమతించడం ద్వారా,ఈ చట్టం వన్యప్రాణులను - ముఖ్యంగా పులులను - రక్షించడం అసాధ్యం చేస్తుంది."అటవీ పెంపకం" అంటే చెట్ల పెంపకం,ఇవి వాస్తవానికి పర్యావరణానికి హానికరం, ఎందుకంటే అవి విభిన్న సహజ పర్యావరణ వ్యవస్థలను ఒకే చెట్టు స్టాండ్‌లతో భర్తీ చేస్తాయి. అంతేకాకుండా,అవి తరచుగా ప్రజల భూములు లేదా గ్రామ అడవులలో చేయబడతాయి మరియుహాఫలితంగా ప్రజలను స్థానభ్రంశం చేసి వారి హక్కులను కోల్పోతాయి.ప్రస్తుతానికి,ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాల కోసం భారీ మొత్తంలో డబ్బును వెచ్చిస్తోంది,ఇది వాస్తవానికి ప్రజలకు మరియు అడవులకు ముప్పు కలిగిస్తుంది.పులులు భారతదేశ జాతీయ జంతువు.కానీ వాటిని అత్యంత జవాబుదారీగా,పారదర్శకంగా మరియు సమర్థవంతంగా రక్షించే బదులు,అటవీ అధికార యంత్రాంగం తనకు తానుగా మరిన్ని అధికారాలను చేజిక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది.2006లో,భారత ప్రభుత్వం యొక్క టైగర్ టాస్క్ ఫోర్స్,పులుల హక్కులను ఉల్లంఘించడం అన్యాయం మరియు పులులకు ప్రమాదకరం అని ఎత్తి చూపిన తర్వాత,పులుల ఆవాసాలను శాస్త్రీయంగా నిర్ణయించడం మరియు ఈ ప్రాంతాల నుండి ప్రజలను పునరావాసం కల్పించడం వంటి సమతుల్య ప్రక్రియను అందించడానికి వన్యప్రాణుల (రక్షణ)చట్టాన్ని సవరించారు.ప్రభుత్వం కట్టుబడి ఉందా..? లేదు.అటవీ బ్యూరోక్రసీ వారిని అనుమతించలేదు.బదులుగా,అది మళ్ళీ భూ కబ్జాకు దిగి,ప్రజలను మరియు పులులను ప్రమాదంలో పడేసింది...( పైన పేర్కొన్న ప్రతి లీడ్ ,సబ్ లీడ్ పై పక్కగా ఆధారాలతో త్వరలో మీ సాక్ష్యం దినపత్రికలో ప్రచురణకు సిద్ధం).

## 139వ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్

సికింద్రాబాద్, సాక్ష్యం :

దళిత జన కార్మిక విభాగం ఆధ్వర్యంలో 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా దళిత జన కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.1886 మే 1 అధిక పని గంటలకు వ్యతిరేకంగా విరోచితంగా 8గంటల పనిదినాన్ని కార్మికులు సాధించుకున్న దినం మేడే అని (%ణజీఖం%)రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ రమేష్ పేర్కొన్నారు... చిన్న సన్నకారు సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్నా ప్రతి కార్మికునికి సంక్షేమ బోర్డు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత జీవిత భద్రత 25లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పించి... కనీస వేతనాలు అమలుపరచి పురుషులతోపాటు స్త్రీలకు కూడా సమాన హక్కులు కల్పించి %జూ×




ౕాళీ% సౌకర్యం కల్పించి కార్మికులకు ఉచిత వైద్యం కార్మికుల పిల్లలకు ఉచిత విద్యా తో పాటు వైద్యం కల్పించాలని అదే మాదిరిగా వారంలో ఒకరోజు సెలవు ప్రకటించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అనుచరిస్తున్న నిర్లక్ష్యం వీడి బాధ్యతగా వహించాలని నిరుపేదలైన శ్రమను కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయాలని మరియు కార్మికుల హక్కుల కోసం కార్మికుల చట్టాల కోసం ఆనాడే మేడే సందర్భంగా తమ విలువైన ప్రాణాలు త్యాగాలు చేసి అనేకమంది కార్మికులు రక్త తర్పానంలో తడిసి అమరులయ్యారన్నారు. వారి స్ఫూర్తితో కార్మిక క్షేమం సంక్షేమం అభివృద్ధి కొరకు పోరాటాల ఉధృతం చేయాలని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8గంటల పని విధానాన్ని వారాంతపు సెలవులు కాపాడుకోవాలని బొజ్జ రమేష్ అన్నారు... కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఇటీవల కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4లేబర్ కోడ్లు కార్పొరేట్ పెట్టుబడుదారుల పరిశ్రమల యజమాన్యాలకు ప్రయోజనాలు చేకూర్చి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని కనుక కేంద్ర ప్రభుత్వం తక్షణమే తీసుకువచ్చిన 4లేబర్కోడ్లు రద్దు చేయాలని కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని వారి అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని నేడు పేరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరడం జరిగింది... మరి ఈ యొక్క కార్యక్రమంలో ఉప్పల్ కాంసెన్సీ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మజీద్, నాచారం 6వ డివిజన్ అధ్యక్షులు చేర్యాల బాలయ్య, సంజయ్, ఇప్పల కుమార్, పులి శ్రీకాంత్,గంధం కళ్యాణ్, పరమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ కంపెనీల వేధింపులపై కోర్టు కొరడా...!

## రికవరీ ఏజెంట్లకు షాక్..!!

## శారీరక,మానసిక వేధింపులకు బ్రేక్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

సమాజంలో పుట్టగొడుగుల్లా మారిన ఫైనాన్స్ కంపెనీల వేధింపులకు తాజాగా చెక్ పడింది.. స్వయంగా కోర్టు ఈ అంశంపై బాధితులకు రక్షణ కల్పించి దాడులకు పాల్పడేవారిపై కొరడా ఝులిపించింది...రికవరీ ఏజెంట్లకు షాక్ ఇస్తూ..పిల్లలు, మహిళల ముందే కొనసాగుతున్న బెదిరింపులకు బ్రేక్ వేసింది...రుణ గ్రహీతలకు రక్షణ కల్పించడమే కాక.. వారిని శారీరక, మానసిక వేధింపులకు గురిచేయడం నిలిపివేయాలని హన్మకొండ మూడవ అదనపు కోర్టు బుధవారం ఆదేశాలు ఇవ్వడం విశేషం. ఈ సందర్భంగా, గృహ రుణాలు, వ్యక్తిగత, యాప్ లోన్లు, క్రెడిట్ కార్డ్ బకాయిల చెల్లింపులకు సంబంధించి ఇకపై వేధింపులను నిలిపివేయాల్సిందే అనడం బకాయిదారులకు ఊరట కలిగించనుంది.

ఇక ఈ తాజా సంఘటన **వివరాల్లోకి వెళితే పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూశాయి....**

అప్పు తీసుకున్నందుకు ఫైనాన్స్ కంపెనీలు ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ, అమాయకుల కుటుంబాలపై వేధింపులకు పాల్పడుతున్న మూడు కంపెనీల మీద హన్మకొండ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బచ్చలకూరి సురేష్



జెఎం హెూం లోన్స్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటేడ్, కొటక్ మహింద్రా బ్యాంక్ ల నుండి హెూంలోను, వ్యక్తిగత అప్పు, క్రెడిట్ కార్డ్ వంటి రుణాలు తీసుకున్నాడు. అయితే బకాయిలు వసూలు చేసే నెపంతో రికవరీ ఏజెంట్లు ఇంట్లోని మహిళలు, చిన్నపిల్లల ముందు దుర్భాషలాడుతూ వేధింపులకు పాల్పడడం పెరగడంతో భరించలేక తన కుటుంబాన్ని రోడ్ పై వేసి హింసిస్తున్నారంటూ ఇలా వేధింపులకు పాల్పడుతున్నారని, తనను రక్షించాలని ఈ మేరకు హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం కు చెందిన బచ్చలకూరి సురేష్ కోర్టును ఆశ్రయించాడు. బాధితుని తరపున న్యాయవాది ఉప్పరి శంకర్ ఫైనాన్స్ కంపెనీలు ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా రికవరీ ఏజెంట్లతో తీవ్రమైన ఒత్తిడిని పెడుతున్నాయని, వారి కుటుంబాలకు రక్షణ లేకుండా పోయిందని వాదించారు. ఇలా శారీరక మానసిక హింసకు గురి చేస్తున్నాయని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను ఆసాంతం విన్న న్యాయమూర్తి ప్రియాంక సిరిసిల్ల ఫైనాన్స్ బ్యాంకులు వేధింపులను నిలిపివేయాలని బాధితుడు బచ్చలకూరి సురేష్ తరపున మధ్యంతర ఉత్తర్వులను జారీ చేశారు. ఫైనాన్స్ కంపెనీలు బాధితులను ఇబ్బంధి పెట్టకూడదని, బాధితుల వ్యక్తిగత జీవితంలో, వ్యాపార సంబంధిత విషయాలలో ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని మధ్యంతర స్టే ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు పెరిగిపోయిన యాప్ లోన్లవేధింపుదారులకు, ప్రైవేట్ బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు, క్రెడిట్ కార్డ్స్ జారీ చేసే వారికి షాక్ తగిలేలా చేశాయి.

## లాలాపేటలో శ్రీ లక్ష్మీ దుర్గ భవాని భవన నిర్మాణ కార్మి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం:



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను తార్నాక డివిజన్లో గురువారం కార్మిక లోకం ఘనంగా జరుపుకున్నారు. కార్మికులంతా లాలాపేటలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కార్మికుల ఐఖ్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ మేరకు లాలాపేటలోని లేబర్ అడ్డా వద్ద గ్రేటర్ హైదరాబాద్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం, శ్రీ లక్ష్మీ దుర్గా భవాని భవన నిర్మాణ కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మే డే పతకాన్ని ఆవిష్కరించారు. అసోసియేషన్ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో లాలాగూడ ఎస్సై గంగాధర్, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుక్క గణేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక సంఘం నాయకులను శాలువాతో సన్మానించి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు విఠల్ సాగర్,ప్రధాన కార్యదర్శి వై మాలాద్రి, సంయుక్త కార్యదర్శి పెంటయ్య, కోశాధికారి పరమేష్, గువ్వల మల్లేష్, నరసింహ, విటల్, యాకయ్య, భూపతి తో పాటు కార్మికులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర మజ్జిగ పంపిణీ



**కోదాడ మే 1(సాక్ష్యం)** కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు రాయపూడి వెంకట నారాయణ తన తల్లిదండ్రులు రాయపూడి నాగేశ్వరరావు ఉదయలక్ష్మిల జ్ఞాపకార్థం కోదాడ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు ,ఆశా వర్కర్లకు మే డే ని పురస్కరించుకొని 200 మందికి పైగా పులిహోర మజ్జిగ ,పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపిసి చల్లా విజయ శేఖర్, డిపిఓ బండారు శ్రీనివాసరావు ,ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, యాతాకుల మధు, పాల్గొన్నారు.

## సాయి మందిరంలో పూజలు, అన్నదానం





**కోదాడ మే1 (సాక్ష్యం)** మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో రామాపురం క్రాస్ రోడ్డులో ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం పూజలు, అన్నదానం చేశారు. దేవాలయ అర్చకుడు పత్తిపాటి సాయిశర్మ, మమత దంపతుల కుమారుడు చరితార్థ్ శర్మ జన్మదినం సందర్భంగా సుమారు 800 మందికి అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, హేమనాగ గాయత్రి, రంగారావు, శరబయ్య, రామారావు, ఆదినారాయణ, కసారం గురవయ్య, రమేష్, చిగురుపాటి సుధాకర్ పాల్గొన్నారు.

## గుడిబండ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ గేమ్స్ ప్రారంభం

**కోదాడ మే1 (సాక్ష్యం)** మండల పరిధిలోని గుడిబండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఈఓ సలీం షరీఫ్ అద్వర్యం లో సమ్మర్ క్యాంప్ ఆటల పోటీలను మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, తూమాటి నాగిరెడ్డి,చింత సత్య నారాయణ రెడ్డి, ఈర్ల నరోత్తమ్ రెడ్డి, కుక్కడపు నాగరాజు, పులి తిరుపతి బాబు, పోయిలపంగు బిక్షం, లింగ రావు, శంకర్ , నర్సింహ రావు పాల్గొన్నారు.



## సత్తా చాటిన గాయత్రి విద్యార్థులు



**వలిగొండ మే 1 సాక్ష్యం యాదాద్రి భువనగిరి** వలిగొండ పట్టణ కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోలో 2004 -2025 వ సంవత్సర 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరోసారి విజయకేతనం ఎగురవేసింది.గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో చదువుతున్న కొల్లోజు ఆదిత్య (549) ,పెద్దింటి జాహ్నవి (547), మార్క జశ్వంత్( 546 ),పైళ్ళ అక్షయ( 5 44), నిష్కిత( 540), ముక్కామల శ్రీ కీర్తన (538 ),మామిడి వైష్ణవి (525),మంగళారపు ఉన్నతి (524 ),సంకబుడ్డి గౌతమి సింధు(520) ,ఫకీరు శ్రీ హర్షవర్ధన్ రెడ్డి (514) ,పెద్దిటిఆనంద్ మోహన్ రెడ్డి (515), రాపోలు మేఘన (507) ,తుమ్మల మణిదీప్ రెడ్డి (507 ),ఎండిసానియా (506),ఎండిసమీర్( 500) 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గాయత్రి హై స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులను శాలువాతో సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం తవుటం నరహరి, పడమటి మురళీధర్ రెడ్డి, కొంతం బిక్షపతి, భీమిడి ఆదిరెడ్డి, పాలకుర్ల వెంకటేశం, బిమిడి కవిత, ప్రిన్సిపాల్ పి అనురాధ, టీచర్స్ జె నవీన్ రెడ్డి, ఎన్ రమేష్ ,జి దయాకర్, రెబ్బ మల్లికార్జున్, ఎం సాయి తేజ ,ఎం స్వామి, కె లక్ష్మణ్, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్ క్యాంపును సందర్శించిన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,మే 01,( సాక్ష్యం న్యూస్),** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 100 మంది సభ్యులతో కూడిన బృందంతో మాట్లాడుతూ ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను, వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు యంత్రములు పరిశీలించి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ బెటాలియన్ ఉన్నత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధికారులు, తదితరులు ,పా ల్గొన్నారు.





## కార్మికులకు అండ ఐఎన్‌టీయుసి జెండా

### కార్మికుల సంక్షేమానికి ఐఎన్‌టియుసి కృషి చేస్తుంది
### పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి
### ఐఎన్ టి యుసి ప్రాంతీయ అధ్యక్షులు పార సీతయ్య





**కోదాడ మే1(సాక్ష్యం)** కార్మికులకు అండ ఐ ఎన్ టి యు సి జండా అని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,ఐ ఎన్ టి యు సి కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు.గురువారం కోదాడ పట్టణంలో వేలాదిమంది కార్మికులతో ఐఎన్ టీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ని హుజూర్నగర్ రోడ్డులో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన భారీ మహాసభలో పారా సీతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం పని గంటలు శ్రమకు తగిన వేతనం ఐ ఎన్ టి యు సి కృషితో అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని కార్మికులు ఐక్యంగా ఉండి ఐఎన్ టియు సి నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో కోదాడ డివిజన్ లో ఐ ఎన్ టి యు సి అనుబంధ కార్మిక యూనియన్లకు కార్యాలయ భవనాలతో పాటు, సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తామన్నారు. కాగా పట్టణంలో ఐ ఎన్ టి యు సి జండాలతో వందలాది మంది కార్మికులతో నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, వంటి పులి వెంకటేష్, లారీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు , పాలూరి సత్యనారాయణ, సైదా నాయక్, గరినే శ్రీధర్, షఫీ, బచ్చు అశోక్, పంది తిరపయ్య, బాజన్ ఐఎన్టియూసీ నాయకులు శ్రీను, మిల్లు డ్రైవర్ లు, పెయింటర్లు, బైక్ మెకానిక్ లు , గుమస్తా లు తదితరులు పాల్గొన్నారు.....

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు, బొబ్బిళ్ళ ధణేష్ ముదిరాజ్ కుమారుడు వివాహానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి వివాహ వేడుకలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సూర్వి నరసింహ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, పాశం సంజయ్ బాబు, బాలకృష్ణ గౌడ్, బాబా షరీఫ్, బొబ్బిళ్ళ వెంకటేష్, బొబ్బిళ్ళ శ్రీరాములు, బొబ్బిళ్ళ శ్రీనివాస్, బొబ్బిళ్ళ కాళేశ్వర్, బొబ్బిళ్ళ రాజేందర్, వర్కాల రవి గౌడ్, బొబ్బిళ్ళ సుభాష్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

– రాఘవపట్నంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలిన
– రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,
గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి మే 01(సాక్ష్యం న్యూస్)** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం గోవిందరావు పేట మండలం రాఘవ పట్నం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పొన్నం రవీందర్, ధనసరి లింగయ్య, కృష్ణ వేణి కోరం రామ్ మోహన్ లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజాప్రభుత్వానికి లేదని, రాబోయే నాలుగేళ్ల గూడు లేని ప్రతి పేదోడికి ఇల్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేయబడతాయని తెలిపారు.అనంతరం మంత్రి సీతక్క బోర్ వేల్ ను ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎం పి ఓ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడింగ్‌ల వలన నష్టపోతున్న వివోఏలు

### వివో ఎల నూతన కమిటీ ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మే 01, (సాక్ష్యం న్యూస్),** గ్రేడింగ్ల వలన వివోఏలు నష్టపోతున్నారని వివో ఎల జేఏసీ నూతన కమిటీ అధ్యక్షురాలు ఎస్.కె నఫీజ్ , రాష్ట్ర ,జిల్లా అధ్యక్షులు పవన్ అన్నారు . గురువారం మణుగూరు మండలం సంతోష్ నగర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా ఎస్కే నఫీజ్, కార్యదర్శిగా శైలజ, ఉపాధ్యక్షులుగా రాము, సహాయ కార్యదర్శి నరేష్,కోశాధికారి సులోచన, సహాయ కోశాధికారిగా స్రవంతిని ఎన్నుకోవడం జరిగిందన్నారు . అనంతరం ఆమె మాట్లాడుతూ వివో ఎల గ్రేడింగ్ 58 జీవోపై అవగాహన, శ్రీనిధి ఆన్లైన్ వర్క్ ల పనితీరు గురించి చర్చించారు. శ్రీనిధి వలన రూ. కోట్లు లక్షల్లో డబ్బులు వసూలవుతున్న వివో ఏలకు కనీస వేతనం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మణెమ్మ ,రోజా ,ధనలక్ష్మి , హరిబాబు, తదితరులు, పాల్గొన్నారు.





### పందిరి ఫౌండేషన్
## ఆధ్వర్యంలో స్వీట్స్, డ్రైఫ్రూట్స్ పంపిణీ



**కోదాడ మే 1( సాక్ష్యం)** పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా స్వీట్స్, డ్రైఫ్రూట్స్ పంపిణీ. గురువారం మే డే సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మీ వాసు సూపర్ మార్కెట్లో పనిచేస్తున్న సిబ్బంది లీల, కుమారి, నాగమణి ,రేష్మ లకు డ్రై ఫ్రూట్స్ మరియు స్వీట్స్ అందజేసి మే డే శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో మరియు పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు ఎస్ఎస్ రావు. ఈ సందర్భంగా ఎస్ఎస్ రావు మాట్లాడుతూ కార్మికులకు వారి కష్టానికి తగిన ఫలితాన్ని అందజేయాలని కోరారు. ప్రపంచ కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

### సమ్మర్ కోచింగ్‌ను
## సద్వినియోగం చేసుకోవాలి





**ఏటూరు నాగారం మే 01 (సాక్ష్యం న్యూస్)** సమ్మర్ కోచింగ్ ను విద్యార్థులు యువత స్వదినోత్సవం చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ సమ్మర్ కరాటే కోచింగ్ క్యాంపు ను గురువారం ప్రారంభించారు.ఏటూరునాగారం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్నారు మే 1 నుంచి జూన్ ఆరు వరకు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు,కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా,సునార్కని శ్రీనివాస్,కె రతన్ తదితరులు పాల్గొన్నారు.

### ఫాసిజానికి వ్యతిరేకంగా
## కార్మిక లోకం ఏకం కావాలి

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా



**పాలకుర్తి, మే 01(సాక్ష్యం న్యూస్):-** భారతదేశ ప్రజలు ఫాసిజం గుప్పెట్లో జీవనం సాగించాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయని, పాసిజాన్ని ఎదుర్కొనేందుకు కార్మిక లోకం ఏకమై ఉద్యమం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. గురువారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజీవ్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మేడే ప్రాధాన్యతను వివరించారు. భారత పాలకులు 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని విమర్శించారు. 12 గంటల నుంచి 16 గంటల వరకు పనిగంటలను పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, కార్మికుల జీవన ఉపాధిని దెబ్బతీస్తూ కనీస వేతనాలు అమలు కాకుండా దుర్మార్గ చర్యలకు పాల్పడుతుందన్నారు. మేడే స్ఫూర్తితో బలమైన ఐక్య ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత జిల్లా కమిటీ సభ్యులు జీడి సోమయ్య, తాళ్లపల్లి మల్లయ్య, ఏఐసిటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి శ్రీనివాస్, పార్టీ పాలకుర్తి మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, నాయకులు గాయాల బాబు, తూర్పాటి సారయ్య, అల్లూరి రవిచంద్ర, పార్టీ కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కలం యోధుల ఆశయాలను కొనసాగిద్దాం

- జర్నలిస్టుల హక్కులకై సమిష్టిగా పోరాడుదాం
- పాలకుర్తి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి
- పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మే డే సంబరాలు



**పాలకుర్తి, మే01( సాక్ష్యం న్యూస్):-** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి (ఎస్6 న్యూస్ ) మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న క్రమంలో ప్రభుత్వాల కుట్రలకు బలైపోయిన కలం కార్మికులకు నివాళులర్పిస్తూ కలం కార్మికుల స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. జర్నలిస్టు యోధులు షేక్ బందగీ, ఎన్ కౌంటర్ దశరథ రామ్, గౌరీ లంకేష్ ల ఆశయాలను కొనసాగించాలని కోరారు. కలం కార్మికుల హక్కుల కోసం సమిష్టిగా ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బండిపెల్లి మధు (జర్నలిస్టు సూర్య) ప్రెస్ క్లబ్ కోశాధికారి కొత్తకొండ వాసు (బెస్ట్ వాయిస్ రిపోర్టర్) కార్యవర్గ సభ్యులు కమ్మగాని నాగన్న (పయనించే సూర్యుడు) గజ్జి సంతోష్ కుమార్ ( నేటి దిన పత్రిక సూర్య ) వన్నాల ధనుంజయ్ (నేటిధాత్రి) అబ్బోజు యాక స్వామి (ఐ న్యూస్) సీనియర్ జర్నలిస్ట్ చిట్యాల మధు (నమస్తే తెలంగాణ) పాల్గొన్నారు.

## పానుగంటి ప్రవీణ్ కుటుంబానికి ఆర్థికసాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు తాళ్ల సురేష్ రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** జనగామ పట్టణంలో ఇటీవలే అకాల మరణం చెందిన బిఆర్ఎస్ జనగామ పట్టణ నాయకులు పానుగంటి ప్రవీణ్ కుటుంబానికి అండగా బిఆర్ఎస్ జనగామ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్ రెడ్డి గారు పెద్ద మనసుతో తన వంతు సహాయంగా లక్ష రూపాయల చెక్కును జనగామ పట్టణ బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి గురువారం రోజున ప్రవీణ్ గారి కుటుంబ సభ్యులకు అందించారు.అనంతరం పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం పెద్దగోని విశ్వజ మొదటి నెల ఆదాయం

### షిరిడి సాయిబాబ దేవాలయ నిర్మాణానికి విరాళం



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ విశ్వ మందిరం గుంటూరు పీఠాధిపతుల ఆశీస్సులతో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనము శ్రీ షిరిడి సాయిబాబా పంచవటి సహిత దేవాలయ నిర్మాణానికి స హృదయంతో ఎందరో భక్తులు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సహాయం అందిస్తున్నారు. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, హై కోర్ట్ సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మనవరాలు చిరంజీవి విశ్వజ శ్రీ జిన్నారం పెద్దగౌని శ్రీనివాస్ గౌడ్ మరియు శ్రీమతి స్వరాజ్యలక్ష్మి కుమార్తె బివిఆర్టిఐ నుండి ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని గత నెలలో అమెజాన్ గ్రూప్ కంపెనీలో చేరి తన మొట్టమొదటి నెల ఆదాయం నుండి పదివేల రూపాయలను శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ కు అందజేశారు .చిరంజీవి విశ్వజ ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించాలని ఆ దత్తాత్రేయమా స్వామి ఆశీస్సులు సదా వర్షించాలని ప్రార్థిస్తూ చిరంజీవి విశ్వజను ఆశీర్వదిస్తూ అభినందిస్తున్నాను. శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులందరూ చిరంజీవి విశ్వజకు హార్దిక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్టియు ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో ఘనంగా మే డే వేడుకలు

**సికింద్రాబాద్, సాక్ష్యం....** హైదరాబాద్... జీహెచ్ఎంసి కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ లో మే డే వేడుకలను బీఆర్ టీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆ ఆర్ టీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేడే విశిష్టతను వివరించారు. కార్మికులు ఐక్యంగా ఉ ండి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్టియూ కాప్రా అధ్యక్షుడు కుర్మన్న, హమాలీ శ్రీను, పెద్ది సుదర్శన్, ఎస్ఎఫ్ఐ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల రెక్కల కష్టం జాతి సంపద

### కెటీఆర్ మేడే శుభాకాంక్షలు

**హైదరాబాద్,మే1 సాక్ష్యం.**కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తున్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళిగా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక మేడే శు భాకాంక్షలు. మీ రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుం, మీ త్యాగం వెలకట్టలేని. చారిత్రాత్మక మేడే స్ఫూర్తితో, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది. సింగరేణి శ్రామికులకు బోనస్‌లు, ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించాం. టీ-స్ఆర్టీసీ కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించాం. ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో అండగా నిచాం. తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉ ద్యోగాలు సృష్టించాం. మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచాం. కార్మికుల త్యాగాలకు నివాళిగా, మీ హక్కుల కోసం నిరంతరం పోరాడతాం. ఈ మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత, సమానత్వం కోసం కలిసి నడుద్దాం!' అని కేటీఆర్ ట్వీట్ చేశారు

## అక్రమంగా నల్ల రేగడి మట్టిని ఇటుక బట్టీలకు తరలింపు

- ఒకవైపు విద్య హెర్బల్ కారం మిల్లు కాలుష్యం - మరోవైపు ఇటుక బట్టీల కాలుష్యం
- ఇరిగేషన్ ఏఈ నుంచి ఈఈ వరకు ఫోన్ చేసిన ఫలితం శూన్యం - చివరికి ఆర్డిఓ పట్టింపు, పోలీసులు రంగ ప్రవేశం
- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మరిపెడ గ్రామస్తులు





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 1( సాక్ష్యం న్యూస్)** 3మరిపెడ మండలంలోని అనేక చెరువులలో అక్రమంగా నల్ల రేగడి మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని నల్ల చెరువులో నుంచి సుమారు 40 ట్రాక్టర్లు, మూడు జెసిబిల సహాయంతో వందల ట్రాక్టర్ల ట్రిప్పుల నల్లరేగడి మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఒకవైపుకు గత నాలుగు సంవత్సరాల నుండి విద్యా హెర్బల్ కార మిల్లును మరిపెడకు సుమారు ఒక కిలోమీటర్ దూరంలోనే స్థాపించారు. అయితే కారం మిల్లు నుంచి సాయంత్రం వేళలో విష వాయుయు మిల్లు నుంచి వదిలిపెడతారు. కారం మిల్లు నుంచి వెలువడే విషవాయువును సుమారు ఐదు కిలోమీటర్ల వరకు విస్తరిస్తుంది. దీంతో మరిపెడ, శివారు తండాల్లోనే ప్రజలు అల్లాడిపోతున్నారు. మరోవైపు ఇటుక బట్టీలలో చెరువుల నుండి అక్రమంగా నల్లరేగడి మట్టిని తరలించడంతో మరోసారి వాయు కాలుష్యం ఏర్పడుతుందని మరిపెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ లీడర్లు, గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కుమ్మరి సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు అలవాల ఉపేందర్ ప్రజాపతి సంబంధిత ఇరిగేషన్ ఏఈ, డి ఈ, ఈఈ లకు ఫోన్ చేసినా ఫలితం లేదని వాపోయాడు. దీంతో తొర్రూర్ ఆర్డీవోకు ఫోన్ చేయగా ఆయన వెంటనే స్పందించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి మూడు జెసిబిలను, సుమారు 40 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. వెంటనే జెసిబిల యజమానులకు నోటీసులు అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే పక్కనే ఇటుక బట్టీలు ఉండటంతో వాహనదారులకు కాలుష్యంతో అనేక రోగాలు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ద్విచక్ర వాహనదారులు కు ఇటుక బట్టీల నుంచి వెలువడే పొగ, దూళితోపాటు అనేక విషపదార్థాలు కళ్ళల్లోకి వెళ్లి ప్రమాదాలు కూడా సంభవించాయన్నారు. అంతేకాకుండా చెరువులలో సుమారు 8 నుంచి 10 ఫీట్ల లోతు వరకు మట్టిని తవ్వడంతో లోతైన ప్రదేశం గా మారుతుంది. చెరువులలో చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నల్లా రేగడి మట్టితో మండలంలో ఉన్న అనేకమంది కుమ్మరులు కూడా ఉపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద మొత్తంలో జరిగిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించడ0 సోషనీయం. ఏది ఏమైనా ఎప్పటికీ చెరువులలో నల్ల రేగడి మట్టిని తరలింపును ఆపాలని అధికారులను వేడుకుంటున్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎస్.కె తాజుద్దీన్, ఎస్.కె అజీజ్,ఎండి అప్సర్ ఫాష, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బాసిపొంగు రవికాంత్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, అలవాల యుగేందర్, పర్వతం చంద్రశేఖర్, రవి, లింగమూర్తి, ఎల్లయ్య , బొందయ్య, రమేష్, ఉపేందర్,తదితరులు ఉన్నారు.

## ముగింపు పలికితే మంచిది!

**హైదరాబాద్,మే1 సాక్ష్యం.** ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరిక, ప్రజలకు ముఖ్యంగా రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోం. ఉచిత పథకాలతో ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసి, వడ్డీలు కట్టలేక, జీతాలు చెల్లించలేక, కనీసం ఓ రోడ్డు కూడా సక్రమంగా వేయలేక చతికిల పడుతున్నాయి. దీనికితోడు ప్రభుత్వాలు చితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుందని గతంలో ఓమారు ప్రధాని మోడీ సెలవిచ్చారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేకులు విమర్శించారు. మోడీకి సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. అయితే మోడీ ఇలా చెప్పినప్పుడు పాటించివుంటే బాగుండేది. కానీ ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద ప్రారంభం అయిన కిలో రెండు రూపాయాల బియ్యం పథకాన్ని ఇప్పుడు కిలో రూపాయికే ఇవ్వడం వెనక సామాజిక ఉద్ధరణ, పేదరిక నిర్మూలనకన్నా ఓట్ల బేరమే దాగివుం. కిలో బియ్యం పథకం పెద్ద మాఫియాగా మారినా విజినరీ చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదు. ఉ చితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలం అన్న నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ మొదలు పెట్టిం. మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. కొందరికి లభించే ఉ చితాల కోసం జిఎస్టీ లాంటి పన్నుల రూపంలో మరికొందరు చెల్లించాల్సి వస్తుంది. వేలకోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. ఉ చిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం కూడా దుబారా తగ్గించుకోవాలి. ఈ విషయంలో జాతీయస్థాయి చర్చ సాగాలి. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించిం. ఇది పాటిస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ఇలా ఎంతకాలం ఇస్తారన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఉచిత రేషన్, ఉ చిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉ చితంగా పెన్షన్ , ఉచితంగా బస్సు ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా ప్రజలు తమను తాము రాజకీయ నాయకులకు ఓట్లుగా అమ్ముకోబడుతున్నారు. ఇది ప్రజలకు మంచిది కాదు. రాజకీయ నాయకులు ఉ చిత పథకాలను నిలదీయగలగా. రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉ ండా. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉ చిత పథకాల పందేరాన్ని ఆపాలి. సంక్షేమం పేరుతో ప్రజలను చేష్టలుడిగేలా చేయడం సరికాదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవాలి. ప్రజలకు స్వీట్ల మాదిరి ఉ మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించిం. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొం. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ఉచితాల హామీలను ప్రకటించిం. దీన్నిబట్టి చూస్తే మోడీయేనా ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగక మానదు. ఉచిత పథకాలు వద్దనుకున్నప్పుడు అందుకు కార్యాచరణ చేయాలి. ప్రజలను ఉచిత ఊబిలో పడకుండా చేయాలి. అభివృద్ధితో వారిని ముందుకు తీసుకుని వెళ్లా. ఉచిత పథకాల సంస్కృతి కారణంగా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోం. ఖజానాపై విపరీతంగా భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇ తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 ఏళ్ల క్రితం అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోయిం. అంతకు మించి బిజెపి హామీలు ఇవ్వడంతో ఇప్పుడు ఢిల్లీలో కొట్టుకు పోయిం. ఎపిలో జగన్ సర్కార్ అన్నీ ఉచితాలే ప్రకటించిం. ప్రతిరోజూ ఏదో రూపంలో బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. అయినా ప్రజా తీర్పులో కొట్టుకు పోయారు. అయనేమీ నష్టపోలేదు. ఎపిని 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణలో కెసిఆర్ కూడా దాదాపు ఇలాగే పథకాలు ప్రకటించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. ఆయనా కొట్టుకుపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఉచిత బస్సు మొదలు అనేక పథకాలను కొనసాగి స్తోం. ఆదాయం వడ్డీలకే సరిపోవడం లేదని రేవంత్ ప్రభుత్వం వాపోతోం. అయినా సమీక్షించుకునే ధైర్యం చేయడం లేదు. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉ న్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలకు పోతోందని, వారు పనులకు దూరంగా ఉ ంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిం. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించిం. ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోం. ప్రజలకు సౌకర్యాలు అంంచాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలే తప్ప సోమరులను కాదన్న రీతిలో వ్యాఖ్యానించిం. ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైన కాదని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించిం. ఈ సందర్భంగా అయినా ప్రధాని మోడీ ఉచిత పథకాలకు అడ్డుకట్ట వేసేలా ముందుకు రావాలి. ఎక్కడో ఒకచోట్ దీనికి ముగింపు పలికితే మంచిదే.

## ప్రధాని సమక్షంలో అమరావతి పునర్నిర్మాణ పనులు

### మాజీ సిఎం జగన్‌కు ఆహ్వానం పలికిన ప్రభుత్వం

**అమరావతి,మే1(సాక్ష్యం):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునరుజ్జీవన పనులకు ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వ ఆహ్వానం పంపించిం. అమరావతి రీ లాంచ్ పనుల ప్రారంభోత్సవం కోసం మే2వ తేదీన ముహూర్తం నిర్ణయించిం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమరావతి పనులను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతోం. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా ఈ పనులను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం సంకల్పించిం. ఇందులో భాగంగానే మే 2వ తేదీన జరుగనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు హాజరు కావాలని జగన్మోహన్ రెడ్డికి కూటమి ప్రభుత్వం ఆహ్వానపత్రికను పంపించిం. తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లి ప్రోటోకాల్ అధికారులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ని(బుధవారం) సాయంత్రం జగన్ ఇంటి దగ్గర లేకపోవడంతో ఆయన పీఏ కే. నాగేశ్వరరెడ్డికి ఆహ్వాన పత్రికను ప్రోటోకాల్ అధికారులు అంంచారు. గతంలో కూడా అమరావతి ప్రారంభోత్సవానికి చంద్రబాబు ప్రభుత్వం ఆహ్వానం పంపించిన జగన్ మాత్రం రాలేదు. అయితే రేపటి కార్యక్రమానికి జగన్ వస్తారా రారా అనే విషయం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుం. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూడు రాజధానులను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ప్రభుత్వం అమరావతి రాజధాని పనులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుం. ఈ మేరకు చర్యలు చేపట్టింది. రాజధాని అమరావతిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మే 2వ తేదీన పర్యటించనున్నారు. అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభింస్తారు. మోదీ పర్యటన సందర్భంగా ఏపీ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిం. ఈ ఏర్పాట్లను దగ్గరుండి మంత్రి నారాయణ పర్యవేక్షిస్తున్నారు. ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రి నారాయణ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ప్రధాని సభకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తి అయినట్లు తెలుస్తోం.

## పాతపద్ధతిలో విఐపి బ్రేక దర్శనాలు

**తిరుమల,మే1సాక్ష్యం** తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాల కొత్త షెడ్యూల్ గురువారం నుంచి అమల్లోకి వచ్చిం. గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉదయం 5.30 గంటలకు మొదలై ఉదయం 11 గంటలకు ముగిసేవి. అయితే రాత్రి వేళల్లో కంపార్టుమెంట్లలో వేచి ఉండే భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించాలనే ఉద్దేశంతో గతంలో వీఐపీ బ్రేక్ దర్శనాలను ఉదయం 10 గంటలకు మార్చారు. అయినప్పటికీ జనరల్ బ్రేక్ దర్శన భక్తులకు మాత్రం ఉదయం 8 గంటల నుంచి 10 గంటలోపు దర్శనం చేయిస్తున్నారు. ఇక, రెండవ నైవేద్యం గంట.. అంటే ఉదయం 10 గంటల తర్వాత ప్రొటోకాల్, రెఫరల్, శ్రీవాణి, ఉద్యోగులకు దర్శనం చేయిస్తున్నారు. దాదాపు మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ బ్రేక్ దర్శనాలు నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన ధర్మకర్తల మండలి తిరిగి బ్రేక్ దర్శనాల్లో పూర్వపు విధానాన్ని అమలుచేయాలని తీర్మానించిం. ఇందులో భాగంగా గురువారం నుంచి తిరిగి పాత పద్ధతిలో బ్రేక్ దర్శనాలను ప్రవేశపెట్టేందుకు టీటీడీ సిద్ధమైం. ప్రొటోకాల్, రిఫరెల్, జనరల్ బ్రేక్ దర్శనాలను ఉదయం 7.30 గంటల లోపు పూర్తి చేసి తర్వాత వీలైనంత మం సామాన్య భక్తులకు దర్శనం కల్పించి తిరిగి 10.15 గంటల నుంచి 11.30 గంటలలోపు శ్రీవాణి, టీటీడీ ప్రస్తుత, రి-టైర్డ్ ఉద్యోగులకు దర్శనం కల్పించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇక సిఫారసు లేఖలపై బ్రేక్ దర్శనాలనూ గురువారం నుంచి రద్దు చేసిన క్రమంలో ఉదయం గంట, మధ్యాహ్నం గంటన్నర అదనంగా సామాన్య భక్తులకు దర్శన సమయం లభించనుం.



# 'హ్యాట్రిక్'తో చరిత్ర సృష్టించిన చాహల్

పంజాబ్ కింగ్స్ స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ అరుదైన ఘనత సాధించాడు. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చాహల్ హ్యాట్రిక్ వికెట్లతో అదరగొట్టాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైను చాహల్ తిప్పేశాడు. భారీ స్కోర్ దిశగా సాగుతున్న సీఎస్కేను వరుస వికెట్లతో దెబ్బకొట్టాడు. ఈ క్రమంలోనే చాహల్ హ్యాట్రిక్ సాధించాడు.19వ ఓవర్ బౌలింగ్‌కు దిగిన చాహల్ చెన్నైను తీవ్రంగా దెబ్బకొట్టాడు. ఈ ఓవర్లో తొలి బంతికి సిక్స్ కొట్టి జోరుమీదున్న ధోనీని రెండో బాల్‌కు క్యాచౌట్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన దీపక్ హుడా తాను ఎదుర్కొన్న తొలి బంతికి రెండు పరుగులు తీశాడు. ఇక ఓవర్‌లో నాలుగో బంతికి హుడాను చాహల్ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వరుసగా అన్షుల్ కంబోజ్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన చాహల్, నూర్ అహ్మద్‌ను క్యాచౌట్‌గా ఔట్ చేసి హ్యాట్రిక్ నమోదు చేశాడు.ఈ క్రమంలోనే చెన్నైపై హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా చాహల్ రికార్డు సృష్టించాడు. కాగా, ఐపీఎల్ కెరీర్‌లో చాహల్‌కు ఇది రెండో హ్యాట్రిక్ కావడం విశేషం. 2022లో తొలిసారి హ్యాట్రిక్ తీసిన చాహల్ తాజాగా రెండోది నమోదు చేశాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది. చెన్నై బ్యాటర్లలో సామ్ కరన్ (88బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సలు) అదరగొట్టాడు. డెవాల్డ్ బ్రెవిస్ (32బీ 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చాహల్‌కు హ్యాట్రిక్ దక్కింది. అర్ష్‌దీప్‌సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్‌లు చెరో వికెట్ తీశారు.

# 2025 ఐపీఎల్‌లో పంజాబ్ ఆరో విజయం

2025 ఐపీఎల్‌లో పంజాబ్ ఆరో విజయం నమోదు చేసింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. చెన్నై నిర్దేశించిన 191 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ 19. 4 ఓవర్లలో ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (72 పరుగులు), ప్రభ్‌సిమ్రమన్ సింగ్ (54 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో శశాంక్ సింగ్ (23) రాణించాడు. చెన్నై బౌలర్లలో పతీరణ, ఖలీల్ అహ్మద్ చెరో 2, నూర్ అహ్మద్, జడేజా తలో 1 వికెట్ దక్కించుకున్నారు. సూపర్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన అయ్యర్ కు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.కాగా, తాజా విజయంతో పంజాబ్ ప్లేఆఫ్స్‌కు మరింత చేరువైంది. ఇప్పటివరకు ఆడిన 10 మ్యాచ్‌ల్లో ఆరో విజయంతో (1 ఫలితం తేలలేదు) టాప్ 2లోకి దూసుకెళ్లింది. ప్రస్తుతం పంజాబ్ 13 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు ఎనిమిదో ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ రేస్ నుంచి నిష్క్రమించింది. కాగా, చెపాక్‌లో సీఎస్కేకు వరుసగా ఇది ఐదో ఓటమి. ఐపీఎల్ చరిత్రలో చెన్నై జట్టు చెపాక్ మైదానంలో వరుసగా ఇన్ని మ్యాచ్‌ల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది. చెన్నై బ్యాటర్లలో సామ్ కరన్ (88బీ 47 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సలు) అదరగొట్టాడు. డెవాల్డ్ బ్రెవిస్ (32బీ 26 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. చాహల్‌కు హ్యాట్రిక్ దక్కింది. అర్ష్‌దీప్‌సింగ్ 2, యాన్సెన్ 2, ఒమర్జాయ్, హర్‌ప్రీత్ బ్రార్‌లు చెరో వికెట్ తీశారు గత మ్యాచ్ వర్షం కారణంగా రద్దవగా తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ సమష్టి కృషి చేసింది. 19.4 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య 23 పరుగులకే ఔటవగా.. ప్రభు సిమ్రాన్ సింగ్ అర్ధ శతకంతో అదరగొట్టాడు. 36 బంతుల్లో 54 పరుగులు చేసి 5 ఫోర్లు, 3 సిక్సర్లతో రాణించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ భారీ స్కోర్ చేసి మరోసారి తన విలువను చాటి చెప్పాడు. 41 బంతుల్లో 72 పరుగులు చేసి దుమ్మురేపాడు. 5 ఫోర్లు, 4 సిక్సర్లు బాది విలువైన ఇన్నింగ్స్ శ్రేయస్ ఆడాడు. నేహాల్ వదెరా (5) నిరాశపర్చగా.. శశాంక్ సింగ్ 23 పరుగులతో జట్టుకు కావాల్సిన గెలుపు రన్స్‌ను సాధించాడు. సూర్యాన్ష్ హెగ్డే ఒక పరుగుకే ఔటవగా.. జోష్ ఇంగ్లిస్, మార్కో జెన్సన్ కొన్ని పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించారు.అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తున్న చెన్నై సూపర్ కింగ్స్‌లో బౌలర్లు కూడా ఓటముల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. పంజాబ్ కింగ్స్ బ్యాటర్లపై మొదట చేతులెత్తేసిన బౌలర్లు అనంతరం పట్టుసాధించినా కూడా చివరి వరకు కొనసాగించలేకపోయారు. ఖలీల్ అహ్మద్, మతీష పతిరణ రెండేసి వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్ ఒక్కొక్క వికెట్ పడగొట్టారు. బౌలర్లకు తోడు క్యాచ్‌లు వదిలిపెట్టడం జట్టుకు పరాభవం పట్టింది. హ్యాట్రిక్ ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ పరాజయాల సంఖ్య 8కి చేరాయి. ఆడిన 10 మ్యాచ్‌ల్లో రెండు మాత్రమే గెలిచి 8 మ్యాచ్‌లను ఓడిపోయి పాయింట్ల పట్టికలో ఆఖరున నిలిచింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్పోయిన ఎల్లో ఆర్మీ మిగతా రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే కొంత పరువు నిలబెట్టుకుంది. లేకపోతే అత్యంత ఫెయిల్యూర్ జట్టుగా ముద్ర వేసుకుంటుంది. నిలకడగా ఆడుతూ ప్లేఆఫ్స్ అవకాశాలను మెరుగుపర్చుకుంటున్న పంజాబ్ కింగ్స్ మరో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఆడిన 10 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సొంతం చేసుకోగా.. ఐదు ఓటములను చవిచూసింది. పంజాబ్ ప్రదర్శన ఇదే స్థాయిలో కొనసాగితే సీజన్‌లో ముందడుగు వేసే అవకాశం ఉంది.



# చహల్ సంపాదన చూసి అవాక్కవాల్సిందే

భారత క్రికెట్ టీములో అనేక మంది ఆటగాళ్లు తమ ప్రతిభతో అదరగొడుతున్నా..అందులో ముఖ్యంగా యుజ్వేంద్ర చహల్ బౌలింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిందే. చహల్ గత కొన్ని సీజన్లలో తన బౌలింగ్ తో ఐపీఎల్ లో కీలక పాత్ పోషించారు. చాహల్ ఆటలోనే కాదు..తాను ప్రశాంత స్వభావం కలిగిన వ్యక్తి. చాలా సరదాగా ఉంటాడు. అంతర్జాతీయ క్రికెట్లోనే కూడా ఐపీఎల్ లోనూ తనదైన ముద్ర వేశాడు. ప్రస్తుతం చాహల్ %ఖూా% 2025లో హ్యాట్రిక్ సాధించి వార్తల్లో నిలిచాడు. అయితే, యుజ్వేంద్ర చాహల్ ఆదాయపు పన్ను అధికారిగా భారత ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్నాడన్న సంగతి చాలా మందికి తెలుసు. యుజ్వేంద్ర చాహల్ ఎంత సంపాదిస్తున్నారో తెలుసుకుందాం. యుజ్వేంద్ర చాహల్ ఆదాయపు పన్ను శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. బీసీసీ, %ఖూా% తో పాటు ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ గా మంచి జీతం అందుకుంటున్నాడు. పలు నివేదికల ప్రకారం...చాహల్ ప్రతి నెలా ఆదాయపు పన్ను శాఖ నుండి రూ.44,900 నుండి రూ. 1,42,400 వరకు జీతం తీసుకుంటున్నాడు. అయితే, ఈ జీతం గురించి అధికారిక సమాచారం లేదు. అంతేకాదు ఐపీఎల్ 2025 సీజన్‌లో కోట్లలో సంపాదించాడు . చాహెల్ మ్యాచ్ ప్రాతిపదికన డబ్బు తీసుకుంటున్నాడు. గతంలో చెస్ ఆడేవాడు.. జూనియర్ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన యుజ్వేంద్ర చాహల్, 2011లో హర్యానా తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్ అరంగేట్రం చేశాడు. అదే సంవత్సరం, ముంబై ఇండియన్స్ అతనిని తమ %ఖూా% జట్టులో చేర్చుకుంది. క్రికెట్‌లోనే కాదు, యుజ్వేంద్ర చాహల్ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌ల నుండి కూడా బాగా సంపాదిస్తాడు. చాహల్ తన ఐపీఎల్ ప్రయాణాన్ని ముంబై ఇండియన్స్ తో ప్రారంభించాడు. ఆపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తన పేరును నిలబెట్టుకుని..తర్వాత రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడాడు. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టులో చేరాడు. పంజాబ్ తరపున అతని చేరిక జట్టుకు బౌలింగ్ విభాగంలో మరింత ప్రాముఖ్యతను పెంచుతుంది. అంతకుముందు డ్వేన్ బ్రావో అత్యధిక వికెట్ల రికార్డును బద్దలు కొట్టాడు చాహల్. ఇప్పటికీ భారత టీ 20 జట్టులో అగ్రశ్రేణి బౌలర్ గా రాణిస్తున్నాడు. ఐపీఎల్ లో తన ప్రదర్శనలతో పాటు అంతర్జాతీయ క్రికెట్లో కూడా అతను తన ప్రత్యేకతను చాటుకుంటున్నాడు.

## అద్భుత క్యాచ్ పట్టిన దుష్మంత చమీరా

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమై దాదాపు 40 రోజులు దాటింది. ఇప్పటివరకు ఎన్నో క్యాచ్ లను మనం చూసి ఉంటాం. కానీ, మంగళవారం కోల్ కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో నమోదైన ఒక క్యాచ్ ఈ టోర్నీకి హైలెట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఢిల్లీ ప్లేయర్ దుష్మంత చమీరా ఈ క్యాచ్ ను తీసుకుని ఒక్కసారిగా క్రికెట్ అభిమానులను పులకరింప చేశాడు. కోల్ కతా ఇన్నింగ్స్ 20వ ఓవర్లో ఈ వింత నమోదైంది. ఆ ఓవర్ ను మిషెల్ స్టార్క్ వేయగా, నాలుగో బంతిని కేకేఆర్ ప్లేయర్ అనుకుల్ రాయ్ బౌండరీ వైపు తరలించాడు . అంతా ఆ బంతిని చూసి సిక్సరో, ఫోరో అనుకున్నారు. అయితే బౌండరీ వద్ద కాపుకాసిన చమీరా మెరుపు వేగంతో కదిలి, గాల్లో ఉండగానే పక్షిలాగా అందుకున్నాడు. దీంతో మ్యాచ్ చూస్తున్న ప్రేక్షకులకే కాదు, ఆటగాళ్లు కూడా ఒక్క నిమిషం అలా షాకై చూస్తూ ఉండి పోయారు. తాజాగా ఈ క్యాచ్ ఇప్పటివరకు నమోదైన క్యాచ్ ల్లో అత్యుత్తమమైనదని నెటిజన్లు సోషల్ మీడియాలో చర్చ చేస్తున్నారు. ఇక కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్ లో కేకేఆర్ జూలు విదిల్చింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన కేకేఆర్ ఇప్పటివరకు స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేదు. ఓవరాల్ గా 9 మ్యాచ్ లు ఆడి, 5 పరాజయాలు, మూడు విజయాలతో పట్టికలో



దిగువనే ఉంది. ఇక ఈ మ్యాచ్ లో 14 పరుగులతో విజయం సాధించి, నాలుగో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. అలాగే నాకౌట్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. అన్ని రంగాల్లో రాణించి ఢిల్లీపై అద్భుత విజయం సాధించింది. ఒక దశలో ఓటమి ఖాయమనుకున్న తరుణంలో వరుస వికెట్లు తీసి, గేమ్ పై పట్టు సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ దిగిన కోల్కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 204 పరుగులు చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ అంగ్ క్రిష్ రఘువంశి (32 బంతుల్లో 44, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు.బౌలర్లలో మిషెల్ స్టార్ట్ కు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 190 పరుగులు చేసింది. ఓపెనర్ బ్యాటర్ ఫాఫ్ డు ప్లెసెస్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 62, 7 ఫోర్లు,2 సిక్సర్లు) తో రాణించాడు. బౌలర్లలో నరైన్ కి మూడు వికెట్లు తీసుకున్నాడు. ఈ విజయంతో కేకేఆర్ ఏడో స్థానంలో తన స్థానాన్ని మరింతగా పటిష్టం చేసుకుంది.

## డెవాల్డ్ బ్రెవిస్ గాలిలో విన్యాసాలు

### బంతిని గాల్లోకి ఎగురవేస్తూ కళ్లు చెదిరే క్యాచ్

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం జరిగిన చెన్నై వర్సెస్ పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ మ్యాచ్‌లో చెన్నై ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్ అలియాస్ జూనియర్ ఏబీడీగా పిలిచే ఈ సౌతాఫ్రికా ప్లేయర్..గాలిలో విన్యాసాలు చేస్తూ.. తన ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఇక ఈ సీజన్‌లో ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే చెన్నై సూపర్ కింగ్స్ తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో డెవాల్డ్ బ్రెవిస్ అద్భుతం సృష్టించాడు. జట్టు వరుస ఓటములతో నిరాశలో ఫ్యాన్స్‌కు తన అద్భుత ప్రదర్శనతో ఉత్సాహాన్ని ఇచ్చాడు. శశాంక్ సింగ్ కొట్టిన బంతిని సిక్స్ పోనివ్వకుండా ఒడిసిపట్టుకున్నాడు. అతను పట్టి క్యాచ్‌ను చూస్తే.. వావ్ ఇది అబ్బుతం అనాల్సిందే.చెన్నై వేదికగా పంజాబ్ వర్సెస్ చెన్నై మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసి 191 పరుగుల విజయలక్ష్యాన్ని పంజాబ్ ముందు ఉంచింది చెన్నై సూపర్ కింగ్స్.. ఇక 191 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి పంజాబ్ కింగ్స్ జట్టు బరిలోకి దిగింది. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ 18వ ఓవర్ కొనసాగుతోంది. ఈ వోవర్‌లో చెన్నై బౌలర్ జడేజా వేసిన బంతిని బ్యాటర్ సిక్సర్‌గా మలిచేందుకు భారీ షాట్ ఆడాడు. అయితే, బాల్ బౌండరీ వద్ద నిల్చున్న డెవాల్డ్ బ్రెవిస్ వద్దకు వచ్చింది. ఇక అతను గాలిలో విన్యాసాలు చేస్తూ.. ఆశ్చర్యకరమైన రీతిలో బాల్‌ను పట్టుకున్నాడు. పంజాబ్ బ్యాటర్



శశాంక్ సింగ్ కొట్టిన బంతి గాలిలోకి లేచి, బౌండరీ లైన్ దాటి వెళ్లడం కనిపించింది. బౌండరీ వద్ద నిలబడిన బ్రెవిస్ బంతిని గమనించాడు. దాన్ని సిక్స్ పోనివ్వకుండా ఒడిసిపట్టుకున్నారు. రెండుసార్లు బౌండరీ లైన్ దాటి మరీ బంతిని గాల్లోకి ఎగురవేస్తూ కళ్లు చెదిరే క్యాచ్ పట్టి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. దీంతో సిక్స్ పోతుందనుకున్న బంతిని బ్రెవిస్ క్యాచ్ పట్టి ఔట్ చేయడంతో.. బ్యాటర్ షాకవుతూ పెవిలియన్ చేరాడు.బ్రెవిస్ తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో కళ్లు చెదిరే క్యాచ్ పట్టి.. జట్టు వరుస ఓటములను చూసి నిరాశలో ఉన్న అభిమానుల్లో ఉత్సాహం నింపాడు. బ్రెవిస్ పట్టిన క్యాచ్ చూసి స్టేడియంలో ఉన్న చెన్నై ఫ్యాన్స్ మొత్తం కేకలు వేశారు. ఇక బ్రెవిస్ క్యాచ్ పట్టిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. ఈ వీడియో చూసిన ఫ్యాన్స్ అందరూ.. కళ్లు చెదిరేలా ఉంది వర్మా అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చెన్నై 4వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇక ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగినట్లైంది.

# ఐపీఎల్‌లో ఆటగాళ్ల భర్తీలో పాకిస్థాన్ అడ్డంకులు

పంజాబ్ కింగ్స్ జట్టులో ఇద్దరు విదేశీ ఆటగాళ్లు గాయపడ్డారు. ఇప్పుడు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలోని జట్టు వారి స్థానంలో ఆటగాళ్లను కనుగొనలేకపోయింది. దీనికి కారణం పాకిస్థాన్ అని.. ఐపీఎల్‌లో ఆటగాళ్ల భర్తీలో పాకిస్థాన్ అడ్డంకులు సృష్టిస్తోందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నిజానికి పాకిస్థాన్ సూపర్ లీగ్ అంటే పీఎస్ఎల్ కారణంగా జట్లు విదేశీ ఆటగాళ్లకు ప్రత్యామ్నాయాలను కనుగొనలేకపోతున్నాయి. ఈ విషయాన్ని పంజాబ్ కింగ్స్ ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ అంగీకరించారు. పంజాబ్ కింగ్స్ ఫాస్ట్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ గాయం కారణంగా ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. తాజాగా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా గాయం కారణంగా ఐపీఎల్ సీజన్ నుంచి వైదొలిగాడు. విదేశీ ఆటగాళ్లందరూ ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో బిజీగా ఉండటంతో పంజాబ్ కింగ్స్ ఈ ఆటగాళ్లకు ప్రత్యామ్నాయాలను



కనుగొనలేకపోతున్నారు. అందుకే పంజాబ్ కింగ్స్‌కు అవసరమైన ప్రత్యామ్నాయ ఆటగాళ్లు పాకిస్థాన్ సూపర్ లీగ్ లో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో పంజాబ్ జట్టు యువ భారత ఆటగాళ్లతో వెళ్లవలసి వస్తుంది. అయితే పంజాబ్ కింగ్స్ ఇంకా లాకీ ఫెర్గూసన్, మ్యాక్స్‌వెల్ స్థానంలో ఎవరినీ ప్రకటించలేదు. కానీ ఆటగాళ్లు జట్టుతో ప్రయాణిస్తున్నారని కోచ్ రికీ పాంటింగ్ వెల్లడించారు. సీఎస్కేతో జరిగిన మ్యాచ్ తర్వాత రికీ పాంటింగ్ మాట్లాడుతూ.. తాము ఇంకా ఆటగాళ్ల భర్తీపై నిర్ణయం తీసుకోలేదని.. కానీ మా జట్టు మనస్తత్వం, మా ప్లేయింగ్ ఎలెవన్ తో బలంగా ఉన్నామన్నారు. మ్యాచ్‌లను గెలిపించగల ఆటగాళ్లు మా వద్ద ఉన్నారన్నాడు. కాబట్టి వీళ్లైనంత వరకు ఆ ప్రణాళికకు కట్టుబడి ఉంటామని చెప్పాడు. త్వరలోనే కొంత మంది ఆటగాళ్ల భర్తీపై ఆలోచిస్తామని రికీ పాంటింగ్ ధ్రువీకరించాడు. ఆటగాళ్ల ఎంపికకు సంబంధించి నాణ్యమైన ఎంపికలు లేకపోవడానికి పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్)నే కారణమని రికీ పాంటింగ్ నిందించాడు. మ్యాక్స్‌వెల్ , లాకీ ఫెర్గూసన్ జట్టు నుంచి తొలగిపోయారని.. ఇదే సమయంలో పాకిస్థాన్ సూపర్ జరుగుతుండడంతో వారి స్థాయిలో ఆడే ఆటగాళ్లు అందుబాటులో లేరన్నాడు. భారతీయ ఆటగాళ్లను పరిశీలిస్తున్నామని రికీ పాంటింగ్ తెలిపాడు. కొంత మంది భారత యువ ఆటగాళ్లను ధర్మశాలకు తీసుకెళ్తామని.. వారిని నిశితంగా పరిశీలిస్తామన్నారు. పరిశీలించిన అనంతరం వారు పంజాబ్ కాంట్రాక్టును పొందవచ్చన్నాడు.

# ముంబయి ఇండియన్స్‌కు షాక్

### గాయం కారణంగా విఘ్నేష్ పుతుర్ జట్టుకు దూరం

2025 ఐపీఎల్‌లో వరుస ప్రదర్శనతో దూసుకుపోతున్న ముంబయి ఇండియన్స్‌కు షాక్ తగిలింది. జట్టు యంగ్‌స్టర్ విఘ్నేష్ పుతుర్ గాయం కారణంగా దురం అయ్యాడు. ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే అదిరే ప్రదర్శనతో పుతుర్ అందరి దృష్టి తనవైపు తిప్పుకున్నాడు. అయితే గాయం కారణంగా పుతుర్ మిగతా మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ఈ నేపథ్యంలో ముంబయి మేనేజ్‌మెంట్ పుతుర్‌కు రిప్లైస్‌మెంట్ ప్రకటించింది.పుతుర్ స్థానాన్ని 31ఏళ్ల స్పిన్నర్ రఘు శర్మ భర్తీ చేయనున్నాడు. ఈ విషయాన్ని ముంబయి అధికారికంగా ప్రకటించింది. రఘు బేస్‌ప్రైజ్ రూ.30 లక్షలకు ముంబయి జట్టుతో చేరాడు. పంజాబ్‌కు చెందిన రఘు శర్మ ఫస్ట్ క్లాస్‌లో మంచి గణాంకాలు నమోదు చేశాడు. 11 మ్యాచ్‌ల్లోనే 57 వికెట్లతో అదిరే ప్రదర్శన చేశాడు. కాగా, పుతుర్ చెన్నైతో మ్యాచ్‌లో రోహిత్ శర్మ స్థానంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా విఘ్నేశ్ వచ్చాడు. వచ్చి రాగానే జోరు మీదున్న రుతురాజ్ గైక్వాడ్ వికెట్‌ను పడగొట్టి ముంబయికి మంచి బ్రేక్ ఇచ్చాడు. ఈ లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ అయిన విఘ్నేశ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తూ శివమ్ దూబెను కూడా పెవిలియన్‌కు పంపించాడు. అనంతరం దీపిక్ హుడాను కూడా ఔట్ చేశాడు. మొత్తంగా నాలుగు ఓవర్లలో 3 వికెట్లు తీసి 32 పరుగులు సమర్పించాడు.



# హిట్3' కి ఆడియన్స్ ఇచ్చిన గ్రేట్ లవ్ ని ఎక్స్ పీరియన్స్ చేస్తున్నాం

ఇది తెలుగు సినిమా సక్సెస్. మే అంతా హిట్ 3 ఒక సెలబ్రేషన్ లా వుండబోతోంది: ప్రెస్ మీట్ లో నేచురల్ స్టార్ నాని
– హిట్ 3 సక్సెస్ తో తెలుగు సినిమా ఇండస్ట్రీ ఊపిరి పీల్చుకుంది: స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు

నేచురల్ స్టార్ నాని సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. హ్యూజ్ బజ్, ట్రెమండస్ బుకింగ్స్ తో మే 1న పాన్ ఇండియా గ్రాండ్ గా రిలీజ్ అయిన HIT: The 3rd Case అందరినీ ఆకట్టుకొని బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది ఒక అద్భుతమైన రిలీజ్ డే. పొద్దున లేచి చూస్తే నా ఫోను మెసేజ్లతో నిండిపోయింది. ఇండస్ట్రీ, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ సినిమా గురించి అద్భుతంగా చెబుతున్నారు. చాలా రిలీజ్ డేస్ చూసాను. కానీ ఈ రిలీజ్ డేట్ వైబ్ అదిరిపోయింది. సినిమా బుకింగ్స్ అదిరిపోయాయి.. సినిమా సూపర్ హిట్.. ఇవన్నీ పక్కన పెడితే ఇది జస్ట్ బిగినింగ్ ఆఫ్ హిట్ 3 జర్నీ.. ఈరోజు నుంచి ప్రతి రోజు కూడా ఒక సెలబ్రేషన్ లాగా ఉండబోతుంది. ఇది ఎక్కడికెళ్లి ల్యాండ్ అవుతుందనేది మా టీంఅంచనాలకి అందడం లేదు. అందుకే ఎలాంటి స్టేట్మెంటు ఇవ్వదల్చుకోలేదు. మీ అందరి ప్రేమని ఎక్స్పీరియన్స్ చేస్తున్నాం. ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఇది ఇప్పుడిప్పుడే ఆగదు. ఈ సినిమాకి కనీసం నాలుగైదు సెలబ్రేషన్స్ చేయాలి. ఈసారి నేను ప్రొడ్యూసర్ కూడా కాబట్టి ఎక్స్ట్రా రెస్పాన్సిబిలిటీ ఉంది. ప్రతిసారి నాకు ఒక నమ్మకం ఉంటుంది. నేను మీరు ఒకటేనని నమ్మిన ప్రతిసారి మీరు నేను కరెక్ట్ అని ప్రూవ్ చేసినందుకు మీ అందరికీ పేరుపేరునా థాంక్యూ సో మచ్. సినిమాని ఇంత అద్భుతంగా సపోర్ట్ చేసి మీడియాకి థాంక్యూ సో మచ్. మీ సపోర్ట్ వలనే ఈ బ్లాక్ బస్టర్ సాధ్యమైంది. మే ఫస్ట్ స్టార్ట్ అయింది. మే అంత ఇది సెలబ్రేషన్స్ లాగా ఉండాలని కోరుకుంటున్నాను. ఈరోజు రాత్రికి అమెరికా వెళుతున్నాను. నాలుగైదు రోజులు అందుబాటులో ఉండను. వచ్చిన వెంటనే మీ అందరిని కలుసుకొని గ్రాండ్ గా సక్సెస్ ని సెలబ్రేట్ చేసుకుందాం. శైలేష్ విషయంలో చాలా ప్రౌడ్ గా ఫీల్ అవుతున్నాను. ఇది తన విజన్ కి ఒక టీజర్ ట్రైలర్ మాత్రమే. మాకు ఎప్పుడూ సపోర్ట్ చేసే దిల్ రాజు గారికి థాంక్యూ సో మచ్. టికెట్ విషయంలో సపోర్ట్ చేసిన ఏపీ గవర్నమెంట్, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, అందరికీ కృతజ్ఞతలు. ఇది తెలుగు సినిమా సక్సెస్. రాబోయే సినిమాలు కూడా ఇదే సక్సెస్ ని కంటిన్యూ చేయాలని కోరుకుంటున్నాను. ప్రేక్షకులందరు ప్రతి సినిమాని ఇలాగే ఆదరించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. థాంక్యూ సో మచ్

నిర్మాత దిల్ రాజ్ మాట్లాడుతూ నిర్మాత.. మే1న మళ్ళీ తెలుగు సినిమా ఇండస్ట్రీ బ్రీతింగ్ తీసుకుంది. లాస్ట్ మంత్ అంతా సినిమాలో వస్తున్నాయి కానీ ఆడియన్స్ థియేటర్స్ కి రావడం లేదు, సమ్మర్ అయిపోతుంది అనుకుంటున్న తరుణం. ఏప్రిల్ నెలలో సరైన సినిమాలు లేక చాలా సింగిల్ స్క్రీన్స్ ఏపీ తెలంగాణలో క్లోజ్ చేయడం కూడా జరిగింది. ఇలాంటి సమయంలో మా హోప్స్ అన్నీ కూడా హిట్ 3 సినిమా మీదే ఉన్నాయి.ఆడియన్స్ సినిమాకి ఏ రేంజ్ లో ఫుల్స్ ఇస్తారని బ్రీతింగ్ హోల్డ్ చేసుకుని ఉన్నాము. అలాంటిది ఈ సినిమాకి మూడు రోజులు ముందుగానే ఆన్లైన్ బుకింగ్ చూసి జనాలు థియేటర్స్ కి వస్తున్నారని హ్యాపీగా ఫీలయ్యా. ఈ సినిమాకి ఎక్కడ చూసినా యునానమస్ గా లాస్ట్ హాఫ్ అండ్ అవర్ ఎక్స్ట్రార్డినరీ అనే మాట వినిపిస్తుంది. సినిమా అదిరిపోయింది. దీంతో తెలుగు సినిమా ఇండస్ట్రీ ఊపిరి పీల్చుకున్నట్టు అయింది. ట్రెమండస్ ఓపెనింగ్స్ వచ్చాయి. నానికి ఓవర్సీస్ దసరా హైయెస్ట్ ఉండే ఈ సినిమా క్రాస్ చేసింది.



నానికి అక్కడ ఓవర్సీస్ హైయెస్ట్ గ్రాఫర్ అయ్యింది. అలాగే తెలంగాణలో కూడా మేము ఎక్స్పెక్ట్ చేస్తున్నాము. నానికి డే వన్ కలెక్షన్ హైయెస్ట్ కాబోతుంది. నాని థాంక్యూ వెరీ మచ్. ప్రొడ్యూసర్ గా సూపర్ హిట్ ఇచ్చావు. ఈరోజు ప్రొడ్యూసర్ కం హీరోగా సూపర్ హిట్ ఇచ్చావు. శైలేష్ నాని కాంబినేషన్లో ఇది హ్యాట్రిక్ కంగ్రాట్యులేషన్స్. ఆడియన్స్ మంచి సినిమా ఇస్తే చూడ్డానికి మేము సిద్ధంగా ఉన్నామని మళ్లీ మాకు ఎనర్జీ ఇచ్చారు. డెఫినెట్గా మా వంతు కూడా బాధ్యత ఉంది. ఎప్పటికప్పుడు మీకు కొత్త సినిమాలు ఇచ్చి మీ మిమల్ని థియేటర్స్ కి తీసుకు రావడానికి ఆలోచిస్తున్నాము. అందరికీ థాంక్యు వెరీ మచ్.

డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. అందరికీ థాంక్యు. సినిమాకు వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందంగా అనిపించింది. నన్ను నమ్మిన నాని గారికి థాంక్యూ. ఆయన నమ్మకాన్ని నిలబెట్టాననే అనుకుంటున్నాను. థియేటర్స్ హౌస్ఫుల్ గా కనిపించడం చాలా ఆనందంగా ఉంది. టీం అంతా కలిసి చాలా కష్టపడ్డాం. కంట్రీ నలుమూలలా తిరిగి మంచి మంచి విజువల్స్ షూట్ చేసుకుని వచ్చాం. థియేటర్స్ లో ఆ ఫీలింగ్ చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా ఉంది. ఇదంతా టీం హార్డ్ వర్క్ .ఈ సినిమాల్లో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్ కి థాంక్యూ వెరీ మచ్'అన్నారు

డిఓపి షాన్ వర్గీస్ మాట్లాడుతూ... ఇలాంటి మాస్ సినిమాని థియేటర్స్ లో కూర్చుని ఆడియన్స్ అందరితో ఎక్స్పీరియన్స్ చేయడం ఇది నాకు ఫస్ట్ టైం ఇది. నిజంగా మాస్ మ్యాడ్నెస్. ఆడియన్స్ రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. అందరికీ థాంక్యు'అన్నారు.



## సినిమా పరిశ్రమలో మిథున్ చక్రవర్తి, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ నాకు స్ఫూర్తినిచ్చారు

వేవ్స్ సమ్మిట్ లో మెగాస్టార్ చిరంజీవి

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వేవ్స్ (WAVES వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్) సమ్మిట్‌లో మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. గురువారం (మే 1) నాడు ముంబైలో జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో ఈరోజు జరిగిన కార్యక్రమంలో భారత చలన చిత్ర సీమకు సంబంధించిన ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో చిరంజీవి, అక్షయ్ కుమార్, రజినీకాంత్, మోహన్‌లాల్ వంటి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో..చిరంజీవి మాట్లాడుతూ.. ‘బాల్యంలో నేను ఎక్కువగా డ్యాన్సులు చేసి ఫ్యామిలీ మెంబర్స్, ఫ్రెండ్స్‌ను ఎంటర్టైన్ చేస్తుండేవాడిని. అలా నటనపై నాకు ఆసక్తి మొదలైంది. చివరకు మద్రాసుకి వెళ్లి ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో జాయిన్ అయ్యాను. అప్పటికే ఎన్టీఆర్ గారు, ఏఎన్నార్ గారు, కృష్ణ గారు, శోభన్ బాబు గారు ఇలా అర డజనుకు పైగా స్టార్ హీరోలున్నారు. అలాంటి వారి మధ్య నాకు అసలు అవకాశం వస్తుందా? అని అనుకున్నాను. అందరి కంటే భిన్నంగా ఏం చేయగలను అని ఆలోచించాను. అప్పుడే ఫైట్స్, డ్యాన్స్ విషయంలో మరింత శిక్షణ తీసుకున్నాను. అవే ఇప్పుడు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టాయి. మేకప్ లేకుండా సహజంగా నటించడం మిథున్ చక్రవర్తి , స్టంట్స్ విషయంలో అమితాబ్, డ్యాన్స్ విషయంలో నా సీనియర్ కమల్ హాసన్ నాకు స్ఫూర్తిగా నిలిచారు. అందరినీ చూస్తూ, పరిశీలిస్తూ నన్ను నేను మల్చుకుంటూ ఈ స్థాయికి వచ్చాను’ అని అన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

## ఆచితూచి అడుగులేస్తున్న విశ్వక్‌సేన్



**టాలీవుడ్ యంగ్ హీరోలలో మాస్ క దాస్ విశ్వక్ సేన్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు. లైలా డిజాస్టర్ తో కాస్త డిస్పాయింట్ అయిన విశ్వక్ సేన్ ఇప్పుడు చేయబోయే సినిమాల పట్ల ఆచి తూచి అడుగులు వేస్తున్నాడు. ఈ సారి ఎలాగైనా సూపర్ హిట్ కొట్టాలని కసితో ఉన్నాడు విశ్వక్ సేన్. బూతు, వల్గారిటీ లేకుండా ఫ్యామిలీ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టు-కుని సినిమాలు చేస్తున్నాడు విశ్వక్. అందులో భాగంగా జాతి రత్నాలు దర్శకుడు కెవి అనుదీప్ తో ఫంకీ అనే చేస్తున్నాడు. సితార ఎం-టె-÷-టంల్గ÷నె్మట్స్ బ్యానర్ పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు మరి కొన్ని కథలు వింటున్న విశ్వక్ సేన్ మరో సినిమాను కూడా లాక్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమాకు కల్ట్ అనే -టైటిల్ కూడా రిజిస్టర్ చేసినట్టు సమాచారం. దర్శకుడు తదితర వివరాలు ఏవి తెలియలేదు కానీ ఈ సినిమాను మాజీ మంత్రి శ్రీనివాస యాదవ్ తనయుడు నిర్మిస్తున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనులు చక చక జరుగుతున్నాయట. మిగిలిన వివరాలను త్వరలో అధికారకంగా ప్రకటించనున్నారు.**

## దిల్ రాజు & శిరీష్ , ఆశిష్ & ఆదిత్య రావు గంగసాని #SVC60 టైటిల్ దేత్తడి - మాస్ అప్పీలింగ్ ఫస్ట్ లుక్ రిలీజ్

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు , శిరీష్ తమ ప్రైడ్ ప్రాజెక్ట్ #SVC60 ను ఇటీవల ప్రకటించారు. "రౌడీ బాయ్స్", "లవ్ మీ" సినిమాలతో అలరించిన యంగ్ స్టార్ ఆశిష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో నూతన దర్శకుడైన ఆదిత్య రావు గంగసాని తన క్రియేటివ్ విజన్‌ను తెరపైకి తీసుకురానున్నారు. ఈ చిత్రం హైదరాబాద్ వీధుల్లో చోటుచేసుకునే కల్చర్ తో నిండిన, భావోద్వేగంతో కూడిన అనుభూతిని ప్రేక్షకులకు అందించనుంది.

ఆశిష్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేసింది. మాస్‌కు నచ్చే స్టైల్లో "దేత్తడి" అనే టైటిల్ పెట్టారు. ఇది హై ఎనర్జీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ప్రామిస్ చేస్తోంది.



ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఆశిష్ హైదరాబాద్ వీధుల్లో కనిపించే డప్పు వాద్యకారుడి గెటప్‌లో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. భుజాలపై డప్పు తగిలించుకుని రెండు స్టిక్స్‌తో బలంగా మోగిస్తుండగా, మూడో స్టిక్‌ను పళ్ల మధ్యలో పట్టుకుని, అతని ముఖం మొత్తం జోష్‌తో నిండిపోయి ఉంది. అతని దుస్తులు కూడా అతని క్యారెక్టర్‌ను ప్రజెంట్ చేస్తూ మాస్ ఫీల్‌ను ఇస్తున్నాయి. బ్యాక్‌డ్రాప్‌లో డప్పులు మోగుతున్న గుంపు చుట్టూ జనం ఉత్సాహంగా డాన్స్ చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఇది సినిమాకు ఎంత ఎనర్జీగా ఉంటుందో సూచిస్తోంది.ఈ సినిమాలో మాస్ మేకోవర్‌లో కనిపించనున్న ఆశిష్, హైదరాబాదీ స్లాంగ్‌లో డైలాగులు చెప్పడం సినిమాకు మరో హైలైట్ కానుంది.ఈ సినిమాకు సంగీతం మరో ప్రధాన బలంగా నిలవనుంది. దర్శకుడు స్వయంగా మ్యూజికల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవాడు కావడంతో సినిమాలో సౌండింగ్ ఇన్నోవేటివ్ గా ఉండబోతుంది. ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది.ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది

## నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజ, SLV సినిమాస్ #KJQ కింగ్

– జాకీ – క్వీన్ గ్రిప్పింగ్ టీజర్

#KJQ కింగ్ – జాకీ – క్వీన్ యూనిక్ యాక్షన్ మూవీ. తప్పకుండా అందరికీ నచ్చుతుంది: టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో దీక్షిత్ శెట్టి

సుధాకర్ చెరుకూరి నేతృత్వంలోని ప్రతిష్టాత్మక SLV సినిమాస్, అనేక బ్లాక్ బస్టర్లు , సంచలనాత్మక చిత్రాలను అందించింది. ఈ నిర్మాణ సంస్థ ప్రస్తుతం 1990ల నేపథ్యంలో సాగే ఒక పీరియాడిక్ క్రైమ్ డ్రామా నిర్మిస్తోంది. "#KJQ – కింగ్ జాకీ క్వీన్" అనే టైటిల్ తో రూపొందిన ఈ చిత్రంలో బ్లాక్ బస్టర్ దసరా చిత్రంలో తన అద్భుతమైన నటనతో గుర్తింపు పొందిన దీక్షిత్ శెట్టితో పాటు శశి ఓదెల, యుక్తి తరేజ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కె.కె. దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ గ్లింప్స్ తో సంచలనాన్ని సృష్టించింది.

ఈరోజు నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన టీజర్.. 'రాజు' పాత్రను పోషించిన దీక్షిత్ శెట్టి చెప్పిన డైలాగ్ తో ప్రారంభమవుతుంది: "నగరం, తుపాకీ రెండూ ఒకటే – అవి వాటిని పట్టుకున్న వ్యక్తి మాట వింటాయి." శశి ఓదెల 'జాకీ' పాత్రలో పరిచయం కాగా తనది గొప్పతనాన్ని సాధించడానికి పెద్ద రిస్క్‌లు తీసుకోవడంలో నమ్మకం ఉన్న పాత్ర. యుక్తి తరేజా 'రాణి'పాత్రలో కనిపించింది టీజర్"కత్తితో జీవించేవాడు కత్తితో చనిపోతాడు – మత్తయి 26:52." అనే బైబిల్ నోట్ తో ముగుస్తుంది.

టీజర్ కేవలం పాత్ర పరిచయం కాకుండా, సినిమాటోన్ ప్రిమైజ్ ని సెట్ చేస్తుంది. ఆకట్టుకునే విజువల్స్, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ లు, ఎక్సయిటింగ్ రైటింగ్ తో మంచి బజ్ ని క్రియేట్ చేసింది.

దీక్షిత్ శెట్టి ఫెరోషియస్ పెర్ఫార్మెన్స్, శశి ఓదె, యుక్తి తరేజా వారి స్క్రీన్ ప్రెజెన్స్‌తో శాశ్వత ముద్ర వేశారు. నగేష్ బానెల్ ఆకట్టుకునే సినిమాటోగ్రఫీ, పూర్ణచంద్ర తేజస్వి ఇంటెన్స్ మ్యూజిక్ ఈ చిత్రానికి మరోస్థాయికి తీసుకెళ్తాయి. శ్రావణ్ కటికనేని ఎడిటర్, శ్రీకాంత్ రామిశెట్టి ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.



టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. దసరా తర్వాత మిమ్మల్ని కలవడం ఆనందంగా వుంది. రెండేళ్ల తర్వాత అదే ప్రొడక్షన్ హౌస్ లో సినిమా చేయడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాలో నాకు ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ గారికి థాంక్యూ. ఈ సినిమా కోసం టీమంతా చాలా ఎఫర్ట్ పెట్టాం. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తెలుగు ఆడియన్స్ నాలో ఉన్న టాలెంట్ ని అప్రిషియేట్ చేసి నన్ను ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. మా టీజర్ ని లాంచ్ చేసిన నాని గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు.

హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ.. అందరికి నమస్కారం ఈ సినిమాలో ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. నిర్మాత సుధాకర్ గారికి థాంక్యూ వారి నిర్మాణంలో మరెన్నో సినిమాలు చేయాలని ఉంది. యాక్టర్స్ దీక్షిత్ శశి చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు.

హీరో శశి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. టీజర్ ని లాంచ్ చేసిన నాని గారికి థాంక్యూ. ఈ సినిమా చాలా ఎక్సైటింగ్ గా ఉంటుంది. ఇంత మంచి క్యారెక్టర్ రాసి కొత్త వాడినైనా నేను చేయగలరని నమ్మిన డైరెక్టర్ గారికి నిర్మాత గారికి థాంక్యూ. అందరం 100% ఎఫర్ట్ పెట్టి ఈ సినిమా చేసాం. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుందని నమ్ముతున్నాను.డైరెక్టర్ కేకే మాట్లాడుతూ.. థాంక్యూ ఎవ్రీబడీ.

ఈ సినిమా గురించి చెప్పడం కంటే మీరు చూస్తే బాగుంటుందని నా ఫీలింగ్. మీరందరూ సినిమా చూసిన తర్వాత నేను మాట్లాడుతాను. ఈవెంట్ కి వచ్చిన అందరికీ థాంక్యు సో మచ్'అన్నారు. డిఓపి నాగేష్ మాట్లాడుతూ.. అందరికీ గుడ్ ఈవెనింగ్. నేను చాలా రోజుల తర్వాత యాక్షన్ సినిమా కోసం వెయిట్ చేస్తున్నాను. మసూద తర్వాత ఈ సినిమా వచ్చింది. పెళ్లిచూపులు సినిమాని బేస్ చేసుకుని చాలా రామ్ కామ్స్ వచ్చాయి. అలాగే మసూదని బేస్ చేసుకుని హారర్ సినిమాలు వచ్చాయి. ఇది యాక్షన్ మూవీ.ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్యూ. సినిమా తప్పకుండా మీ అందరిని అలరిస్తుంది'అన్నారు.

# మే9న ‘6జర్నీ’ విడుదల

పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం ‘6జర్నీ’. రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బసీర్ ఆలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్ సహా అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే9న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా

దర్శకుడు బసీర్ ఆలూరి మాట్లాడుతూ.. ‘‘హీరో సమీర్ దత్‌గారు, పల్లవి రాథోడ్ మెయిన్ లీడ్స్‌గా టేస్టీ తేజ, రవిప్రకాష్ రెడ్డి, రమ్యా రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన మా ‘6జర్నీ’ మూవీని మే 9న విడుదల చేస్తున్నాం. సస్పెన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు దేశభక్తి ప్రధానంగా ఉండే కథాంశంతో సినిమాను రూపొందించాం. సినిమా తప్పకుండా మెప్పిస్తుంది’ అని అన్నారు.

హీరో సమీర్ దత్త మాట్లాడుతూ ‘‘డిఫరెంట్ లవ్, యాక్షన్ థ్రిల్లర్‌గా ‘6జర్నీ’ తెరకెక్కింది. ఎంటైర్ టీమ్ ఎంతో కష్టపడ్డాం. బసీర్‌గారు సినిమాను బాగా తెరకెక్కించారు. నిర్మాత పాల్యం రవిప్రకాష్‌రెడ్డిగారికి థాంక్స్. మే9 రిలీజ్ కాబోతున్న మా సినిమాను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను’’ అన్నారు.
హీరోయిన్ పల్లవి రాథోడ్ మాట్లాడుతూ ‘‘బసీర్‌గారు, రవిప్రకాష్‌గారి సపోర్ట్‌తో సినిమాను ఎంతో బాగా తెరకెక్కించారు. సినిమాలో అన్నీ ఎలిమెంట్స్ ఉన్నాయి. మే9న మూవీ రిలీజ్ అవుతుంది. తప్పకుండా సినిమా అందిరికీ నచ్చుతుంది’’ అన్నారు. నటి సాహితి మాట్లాడుతూ ‘‘6 జర్నీ మూవీలో సరస్వతి అనే మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ బసీర్‌గారికి థాంక్స్. అలాగే నిర్మాత రవిగారు చాలా కంఫర్ట్ జోన్ ఇచ్చి మాతో కలిసి ఆయన కూడా నటించారు. షూటింగ్‌ను అనుకున్న సమయంలో పూర్తి చేశారు. సినిమాటోగ్రఫీ సురేందర్ రెడ్డిగారికి థాంక్స్. నాతో పాటు నటించిన సమీర్, పల్లవి, తేజ సహా అందరికీ థాంక్స్. మే9న సినిమాను చూసి ఎంజాయ్ చేయండి’’ అన్నారు.
నిర్మాత పాల్యం రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ‘‘లవ్, యాక్షన్, మిస్టరీ ..ఇలా అన్ని ఎలిమెంట్స్‌తో 6జర్నీ మూవీని రూపొందించాం. ట్రైలర్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. బసీర్‌గారు సినిమాను చాలా బాగా తెరకెక్కించారు. మే9న సినిమాను రిలీజ్ చేస్తున్నాం. మంచి చిత్రాలను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా సినిమాను సపోర్ట్ చేస్తారని నమ్ముతున్నాం’’ అన్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756